విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 10 జులై 2025   8 పేజీలు

ఏలూరులో

తణుకులో

రాజమండ్రిలో

కదంతొక్కిన కార్మికలోకం

- నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ధ్వజం
- ఉభయగోదావరి జిల్లాల్లో కార్మికసంఘాల సమ్మె విజయవంతం

విశాలాంధ్ర-ఏలూరు/తణుకు/భీమవరం/రాజమండ్రి/సామర్లకోట : కార్మికులకు ఉరితాడుగా మారిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ తదితర కార్మిక సంఘాల నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలు ప్రతిష్టాత్మకంగా బుధవారం చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ఉభయగోదావరి జిల్లాల్లో విజయవంతమైంది. ఏలూరులో భారీ ర్యాలీ, బహిరంగ సభ జరిగింది. సభకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, సిఐటియు జిల్లా కార్యదర్శి డి. ప్రసాద్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు బద్ద వెంకటరావు అధ్యక్షత వహించారు. సభలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు, సిఐటియు రాష్ట్ర నాయకులు వి.ఉమామహేశ్వర రావు, ఐఎఫ్టియు జిల్లా అధికార ప్రతినిధి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలపై సమ్మె జరుగుతుందని తెలిపారు. కార్మికుల మెడకు ఉరితాడుగా మారిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా ఏఐటీయూసీ కార్యకర్త వరక శ్యామల గ్యాస్ బండ సిలిండర్ ఆకృతిని తన భుజంపై మోస్తూ ర్యాలీలో ముందు భాగాన నడిచారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లు కార్మికులకు ఉరితాళ్ళు లాగా మారాయని తెలియజేస్తూ హమాలీ కార్మికులు మెడకు ఉరితాడు బిగించుకుని వినూత్నంగా నిరసనను తెలియజేశారు. ఈ వినూత్న ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకర్షించాయి.

సామర్లకోటలో

జంగారెడ్డిగూడెంలో

ఏఐటియుసి జిల్లా నాయకులు పి. కిషోర్, ఏరియా కార్యదర్శి ఎ. అప్పలరాజు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాసరావు, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు డి.లక్ష్మణమూర్తి, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస మోహన్, జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘం నాయకులు పెచ్చెట్టి శ్రీనివాస్, టౌన్ టొబాకో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పుప్పాల శ్రీనివాస్, ఏలూరు పెయింటర్స్ ▶మిగతా 2లో..

అక్షరాస్యత పెంపు లక్ష్యంగా అక్షరాంధ్ర

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: వయోజనుల్లో అక్షరాస్యతను పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాస్-అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక కలెక్టర్ బంగ్లాలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి ఉల్లాస్ - అక్షరాంధ్ర జిల్లాస్థాయి అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 100 గంటల శిక్షణతో ఈఏడాది 97,200 నిరక్షరాస్యులను అక్షరాశ్యులుగా తీర్చిదిద్దే ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా 2023 వ సంవత్సరంలో నిర్వహించిన క్యాస్ట్ సర్వే ద్వారా జిల్లాలో 15-59 సంవత్సరాలు మధ్య వయస్సు కలిగిన 3,16,441 మంది నిరక్షరాస్యులను గ్రామ,వార్డు సచివాలయాల శాఖల ద్వారా గుర్తించినట్టు తెలిపారు. వారి నుండి ఏలూరు జిల్లాలో మొదటి విడతగా 2025-26 సంవత్సరంలో ఆసక్తిగల 97,200 మంది వయోజనులైన నిరక్షరాస్యు లను ఎంపిక చేసి వారందరిని అక్షరాస్యులుగా చేయడానికి సంబంధిత శాఖల ద్వారా యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. సమావేశంలో జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి కె వివి సత్యనారాయణ, జెడ్పి సిఇఓ శ్రీహరి, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, అధికారులు పాల్గొన్నారు.

మెగా పీటీఎం విజయవంతం చేయాలి

కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 10న జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ యాజమాన్యాల్లోని పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్న మెగా తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో మెగా పీటీఎం 2.0 కార్యక్రమం, ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, జాతీయ జూనియర్ ఉమెన్ హాకీ ఛాంపియన్షిప్ (అండర్-19)కు సంబంధించి జిల్లా అధికార యంత్రాంగం చేస్తున్న ఏర్పాట్ల వివరాలను కలెక్టర్ షణ్మోహన్ పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. జిల్లాలోని 1260 ప్రభుత్వ, 596 ప్రైవేటు, 20 ఎయిడెడ్ వెరసి 1876 పాఠశాలల్లో 2,78,932 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. 141 ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు, సాంకేతిక విద్యా సంస్థల్లో 45,344 మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరందరి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ఉత్సవంలా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కలెక్టర్ వివరించారు.

విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ఆధ్వర్యంలో ఆగస్టు 3 నుంచి 20వ తేదీ వరకు కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహించనున్నట్టు షణ్మోహన్ తెలిపారు. శ్రీకాకుళం నుంచి కృష్ణాజిల్లా ▶మిగతా 4లో..

కార్మిక లోకం (1వ పేజీ తరువాయి)

యూనియన్ అధ్యక్షులు అజిత్‌కుమార్, మహమ్మద్ జానీ, జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి. నారాయణ రావు, ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ నాయకులు రమణయ్య, ది ఆల్ ట్రేడ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాటూరి శ్రీధర్, గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొట్టేలు పెంటయ్య, ఏపీ చేతి వృత్తిదారుల సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కడుపు కన్నయ్య,రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వంకినేని కిషోర్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు నూతంగి లక్ష్మణరావు, బి.జగన్నాథం, ఎస్. సోమేశ్వరరావు, సురేష్ కుమార్, వి.శ్రీనివాస్, బుగ్గల ప్రభాకర్, గొర్లి అప్పారావు, బి.నాగేశ్వరరావు,ఎలగాడ శివకుమార్, పెదిరి వంశీ, అరిగెల యోహాన్, యేసు రాజు, పోలా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు సీపీఐ మద్దతు తెలిపింది. ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, ఏరియా సహాయ కార్యదర్శి అడగర్ల లక్ష్మి ఇందిర, జిల్లా కార్యవర్గ సభ్యురాలు వరక శ్యామల మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఐఎఫ్టియు కార్మిక సంఘాల ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తణుకు: లేబర్ కోడ్‌లతో కార్మికులు జీవించే హక్కు హరిస్తూ కట్టుబానిసలుగా మార్చే మోదీ సర్కార్ యత్నాలను తిప్పి కొట్టాలని ఏఐటియుసి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు పిలుపునిచ్చారు. మోదీ వినాశకర విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా తణుకు పట్టణంలో ఏఐటియూసీ, సిఐటియు ఆధ్వర్యంలో భారీ కార్మిక ప్రదర్శన జరిగింది. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన సభలో కోనాల భీమారావు మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాలు, కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చడం కోసం మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విమర్శించారు. 8 గంటల నుండి 12 గంటల పని దినంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో పాలకుల చీకటి ఒప్పందాలకు నిదర్శనం అని ఎద్దేవా చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పి.వి.ప్రతాప్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వినాశకర విధానాలను ప్రతిఘటించే కోట్లాదిమంది కష్టజీవులు చేపడుతున్న పోరాటమే నేటి సార్వత్రిక సమ్మె అన్నారు. కార్మిక, కర్షకులకు మేలు జరిగే విధంగా పాలన చేయాలని,నేటి ప్రభుత్వాలు మాత్రం కార్పొరేట్ రారాజుల కోసం, విదేశీ బహుళ జాతి రాబందుల కోసం పనిచేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, ఏరియా కార్యదర్శి సికిలే పుష్ప కుమారి, ఏఐటియుసి, సిఐటియు నాయకులు చిక్కాల దుర్గాప్రసాద్,ఎన్.ఫణీంద్ర, కే శ్రీనివాస్,టి. శ్రీనివాస్,దాకే ముసలయ్య,ఎ. అజయకుమారి, గార రంగారావు, దేవ పెద్దిరాజు, అట్లు వెంకట్రావు, ముందుల ముత్యయ్య, అనంత విక్రమ్, బొంగు శ్రీరామమూర్తి, పిండి సత్యవతి, వలవల అరుణకుమారి, తదితరులు నాయకత్వం వహించారు.

విధులు బహిష్కరించిన తణుకు అక్కమాంబ టెక్స్‌టైల్స్, సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్లు కార్మికులు : తణుకు అక్కమాంబ టెక్స్ టైల్స్, సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ కార్మికులు విధులు బహిష్కరించి వారి ఫ్యాక్టరీ ల వద్ద

నుంచి వీరనారాయణ థియేటర్,రాజీవ్ చౌక్,స్త్రీ సమాజం రోడ్, రాష్ట్రపతి రోడ్ మీదుగా తణుకు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,29 కార్మిక చట్టాలు అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని పెద్ద ఎత్తున ర్యాలీలో నినదించారు. ర్యాలీకి ఏఐటియూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు, అక్కమాంబ టెక్స్ టైల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చిక్కాల దుర్గా ప్రసాద్, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎన్. ఫణీంద్ర,సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి దాకే ముసలయ్య, దేవ పెద్దిరాజు అట్లు వెంకట్రావు, అనంత విక్రమ్, కరుటూరి ప్రసాద్,కురెళ్ళ శ్రీనివాస్,టి. శ్రీనివాస్ తదితరులు నాయకత్వం వహించారు.

రాజమండ్రి సిటీ : సంఘటిత, అసంఘిత కార్మికుల సంక్షేమం కోసమే వామపక్ష పార్టీలు పనిచేస్తున్నాయని, నిరంతర పోరాటాల వలనే కార్మికులు, సామాన్య, మధ్యతరగతి, పేద ప్రజల హక్కులు సాధించుకోగలమని తూర్పు గోదావరి జిల్లా సీపీఐ కార్యదర్శి తాటిపాక మధు పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం కార్మికులకు వచ్చిన హక్కులను నేటి కూటమి ప్రభుత్వం కాలరాస్తుందని దానిలో భాగంగానే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ బిల్లు తీసుకు వచ్చారని, బడా కార్పోరేట్ కంపెనీల కోసమే ఈ జీవో తీసుకు వచ్చారని ఆయన విమర్శించారు. ఈ జీవో రద్దు అయ్యే వరకు వామపక్షాలు కార్మికుల తరపున పోరాటం చేస్తాయని పేర్కొన్నారు. కార్మిక వర్గ సమ్మెలో భాగంగా రాజమండ్రి కోటిపల్లి బస్టాండ్ నుండి కోటగుమ్మం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, టి.కె.విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కార్మిక వర్గాన్ని విస్మరించిందని, భారత రాజ్యాంగం కల్పించిన కార్మిక ఎఛీశీఅవగాహక్కులను తుంగలోకి తొక్కుతున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. సీపీఐ నాయకులు పి.లావణ్య, చింతలపూడి మధు, పి.త్రిమూ ర్తులు, సిపిఐ. సిపిఎం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సామర్లకోట : సామర్లకోటలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా కార్మికులు ధర్నా చేసి అక్కడ నుండి ఊరేగింపుగా బల్ల మార్కెట్ సెంటర్‌కు చేరుకున్నారు. అనంతరం ఏఐటీయూసీ నాయకులు, సీపీఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, పెద్దిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు సమ్మె చేస్తున్నారని, లేబర్ చట్టాల మార్పును ఉపసంహరించుకోవాలని, ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజానాట్యమండలి కళాకారులు మడగల రమణ, పెదిరెడ్ల అర్జున్ రావు, సప్ప సూరిబాబు తదితరులు విప్లవ గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల నాయకుడు కిషోర్, బచ్చ శీను, చిన్న, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

నూజివీడు : కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల కార్మిక హక్కులపై నిరంకుశ దాడులకు పాల్పడుతున్న కార్పొరేట్ వర్గాల తీరుపై ఉద్యమించడానికి కార్మిక వర్గం సిద్ధంగా

ఉండాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని వెంకట రామారావు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నూజివీడులో ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పెద్ద గాంధీబొమ్మ సెంటర్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చలసాని రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా దేశంలో అసమానతలు,పేదరికం పెరిగిపోతున్నాయని, పేదల విషయంలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉండగా ధనికులు మరింత ధనికులుగా మారుతున్నారని అన్నారు. ఇప్పటికే సాంకేతికత పేరుతో కార్మిక వర్గంపై ఒత్తిడి పెంచుతున్నారని ఎనిమిది గంటల పని విధానం కుంటుపడుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య మాట్లాడుతూ రైతాంగ హక్కులను హరించేందుకు మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చారని రైతు సంఘాల సుదీర్ఘ సమరశీల పోరాటాల ఫలితంగా కేంద్రం దిగివచ్చి వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది అన్నారు. పంటల గిట్టుబాటు ధరకు చట్టబద్ధ హామీ కల్పించాలని రైతాంగం డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు. సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ ప్రజలను మోసగించే చర్యలకు పాల్పడు తుందన్నారు. సమస్యల నుండి ప్రజల దృష్టిని మరలించడం కోసం మతతత్వ రాజకీయాలకు మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకునేందుకు కార్మిక వర్గం ఐక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి. రాజు, ఏఐటీయూసీ నాయ కులు చాట్ల పుల్లారావు, అక్కినేని ఆంజనేయ ప్రసాద్, మాదిరెడ్డి శ్రీనివాసరావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ, రైతు సంఘం ఏలూరు జిల్లా నాయకులు రాయంకుల లక్ష్మణరావు, సిఐటియు నాయ కులు హనుమాన్లు, ఏఐటియుసి, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో పాల్గొన్న సహకార ఉద్యోగులు : కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా బుధవారం నాడు నూజివీడులో ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో

సహకార సంఘ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. నూజివీడు సహకార బ్యాంకు నుంచి ప్రదర్శనగా సహకార ఉద్యోగులు వచ్చి స్థానిక పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఏఐటియూసీ ఆధ్వర్యంలో ప్రారంభమైన కార్మిక సంఘాల ప్రదర్శనలో పాల్గొన్నారు. ఫెడరేషన్ కృష్ణాజిల్లా కార్య దర్శి అక్కినేని ఆంజనేయ ప్రసాద్, నీలం నాగేశ్వరరావు తదితరులు నాయకత్వం వహించారు.

వేలేరుపాడు : మండలంలో అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న స్కీం వర్కర్లు, అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన

తెలిపారు. ముందుగా సీపీఐ కార్యాలయం నుంచి మండల ప్రధాన కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. 1926 నుండి నేటి వరకు 100 సంవత్సరాల కాలంలో భారతదేశ కార్మిక వర్గం కోసం కేంద్ర కార్మిక సంఘాలు చేసిన పోరాటాలతో 44 కార్మిక చట్టాలను సాధిస్తే, వాటిని హరిస్తూ మోదీ సర్కారు నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడాన్ని నిరసిస్తూ కోట్లాదిమంది ఉద్యోగులు, కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మె చేశారని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. నాలుగు కార్మిక కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, ఏఐటియుసి మండల కార్యదర్శి కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిశ రాము, ప్రజా సంఘాల నాయకులు ఎర్ర మధు, కురిమల వెంకటేశ్వర్లు, కొలూరి సైదా, చందా రమాదేవి, కరటం సీతామహాలక్ష్మి, సోడే చిన్నమి, అనుషా, భద్రమ్మ, పిట్టా రమాదేవి, సత్యవతి, లీలావతి, వెంకమ్మ, నాగమణి వెంకటలక్ష్మి, కారం కూమారి, రేవతి, సురేష్, హనుమంతరావు, సత్తి తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోట: కామవరపుకోట చౌత్న సెంటర్లో అంగన్వాడీ, ఆశ వర్కర్లు మానవహారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు అందుగుల ఫ్రాన్సిస్ అధ్యక్షతన జరిగిన సభలో ఏఐటియుసి ఏలూరు జిల్లా కార్యదర్శి కంకిపాటి

బుచ్చిబాబు మాట్లాడుతూ కార్మికుల పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లు గా మార్చి కార్మికులకు తీరని ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 8 గంటల పని దినాలను 10 గంటలకు పెంచుతూ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాన్ని కార్మిక శక్తులంతా ఐక్యమై ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ చింతలపూడి ఏరియా గౌరవ అధ్యక్షుడు తాడిగడప వెంకట సత్తిరాజు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా జెండాలు మారినా కార్మికుల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదని విమర్శిం చారు. దేశంలోని కోట్లాదిమంది కార్మికుల శ్రమ దోచుకుని కోట్లాది రూపాయలు అంబానీ ఆదాని లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయ కులు బూరుగుల శాంతకుమారి, బి.సౌభాగ్య లక్ష్మి,ఎన్, రత్నకుమారి, సిరిగినీటి జగదీశ్వరి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుద్దేటి సత్యనారాయణ, మండల కార్యవర్గ సభ్యులు గుమ్మడి లక్ష్మీనారాయణ, చలమాల శ్రీనివాసరావు, మీసుగుల దుర్గారావు, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోతాటి వెంకటేశ్వరరావు, నల్లమోతుల అప్పన్న,పరస శ్రీను,బి.వి.రాఘవులు, మారం సత్యనారాయణ ,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు మారు బోయిన సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం: నరసాపురంలో ఏఐటీయూసీ నిర్వహించిన సమ్మె విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు నెక్కంటి సుబ్బారావు ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ

ఉద్యోగులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి నినాదాలు చేస్తూ ప్రదర్శన కొనసాగింది. మున్సిపల్ కార్యాలయం రోడ్డు, రాయపేట, పంజా సెంటర్,పాతబజార్, శివాలయం సెంటర్, మెయిన్ రోడ్డు మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యతిరేక విధానాలను అమలు చేయడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. కార్మికులకు రావలసిన పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నెక్కంటి క్రాంతి కుమార్, సానబోయిన ఫణి రాజు, బ్యాంకు ఉద్యోగి ఉంగరాల రామకృష్ణ, బంగారు రవి ప్రసాద్, వై రాము, ఎన్ ప్రసాద్ రావు,జి.శ్రీను, ఎన్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన

కొయ్యలగూడెం పట్టణంలో ప్రధాన రహదారిపై సీపీఐ, ఏఐటీయూసీ, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, రెడ్ స్టార్ , ఏఐకేఎంఎస్, సీపీఎం, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో ▶మిగతా 3లో..

కార్మిక లోకం (2వ పేజీ తరువాయి)

నిర్వహించి, ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆంజ నేయరాజు మాట్లాడుతూ కార్పొరేట్, పెట్టుబడిదారులకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తోందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ, ఎనిమిది గంటల పని దినాలను రద్దుచేసి, 12 గంటలు తీసుకురావడానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మట్టా రామకృష్ణ, వెలగల రామారావు, రాంబాబు, ప్రతిపాటి గంగరాజు, అయినపర్తి మహేష్, దుగ్గిరాల నారాయణరావు, రేలా నరసింహారావు, చింతలపూడి దుర్గారావు, కొడెల్లి లక్ష్మయ్య , పెదకాపు, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రంగనాథం, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు వి. సద్దురు, జి. లక్ష్మీనారాయణ, ప్రసాద్ రెడ్డి, కే ముక్కారెడ్డి, ఎం. శ్రీరాములు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు రాజేష్, సీపీఎం మండల ఆర్గనైజర్ శుక్లబోయిన రాంబాబు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: కార్మిక హక్కులను హరిస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసేవరకూ కార్మికవర్గం పోరాటం కొనసాగిస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

డి.సోమసుందర్ స్పష్టం చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా బుధవారం తాడేపల్లిగూడెంలో ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల సభ్యులు సమ్మెలో పాల్గొని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డు ఎస్వీ రంగారావు సెంటర్ లో బహిరంగ సభ జరిగింది. ఏఐటీయూసీ ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న డి.సోమసుందర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి సార్వత్రిక సమ్మెలో దాదాపు ముప్పై కోట్లమంది సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారని తెలిపారు. బ్రిటిష్ కాలంలోనే ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోదీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమన్నారు. కార్మికులను వెట్టి చాకిరీ చేయించే విధానాలు అమలు చేయడం దుర్మార్గమని సోమసుందర్ అన్నారు. కార్మిక సంక్షేమ చట్టాలను కఠినంగా అమలు చేయడం, ఉల్లంఘించిన వారిని శిక్షించడం కార్మిక శాఖ బాధ్యత కాగా, ప్రస్తుతం కార్మికశాఖను సంక్షేమశాఖగా మార్చారని, దాంతో కార్మికులకు న్యాయం జరగడం లేదన్నారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ కనీస వేతనం రూ.35 వేలు, కనీస పింఛను రూ. 7వేలు, సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయడం,వంటి డిమాండ్లపై పోరాటం కొనసాగుతుందని అన్నారు.ఏరియా కమిటీ కార్యదర్శి మండలపర్తి హరీష్ మాట్లాడుతూ లేబర్ కోడ్లన్నీ యథాతథంగా అమలు జరిగితే కేజీఎఫ్ సినిమాలో వెట్టి కార్మికుల మాదిరి తయారవుతామని హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ కార్మికులను కార్పొరేట్ కంపెనీల బానిసలుగా మార్చే ప్రయత్నాలను ప్రతిఘటించి పోరాడాలని పిలుపు నిచ్చారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. భవననిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో పథకాలు వెంటనే అమలు చేయాలని కోరారు.

జిల్లా రైతు సంఘం నాయకులు బందెరా శ్రీనివాస్, ఏరియా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి అత్తిలి బాబీ, మానవ హక్కుల వేదిక నాయకులు జాన్‌రాజు తదితరులు మాట్లాడారు. అనంతరం వందలాది మంది కార్మికులు పట్టణ ప్రధానవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఎస్వీ రంగారావు సెంటర్ నుండి బయలుదేరిన ర్యాలీ గొల్లగూడెం, ఆర్టీసీ డిపో, తాలుకా ఆఫీసు కూడలి, ఎన్టీఆర్ చౌక్ , ఓవర్ బ్రిడ్జి మీదుగా పోలీస్ ఐలాండ్ వరకూ కొనసాగింది.కార్యక్రమానికి ఏఐటియుసి ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ, భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, జిల్లా నాయకులు అంకం భాస్కరరావు, మెండెం జేమ్స్, కోడె సాయి బాలాజీ, ఏరియా గౌరవాధ్యక్షుడు బోడపాటి నాగేశ్వరరావు, పెరికె శివరామ కృష్ణ , వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు, నాయకత్వం వహించారు.

సమ్మెలో పాల్గొన్న జీవిత బీమా ఉద్యోగులు, ఏజెంట్లు : దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, రైతు సంఘాలు బుధవారం చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా తాడేపల్లిగూడెం జీవిత బీమా సంస్థలోని 3,4 తరగతుల ఉద్యోగులు,ఏజెంట్లు జీవిత

బీమా కార్యాలయం వద్ద ఉదయం 9.30 నుండి గేట్ మీటింగ్ నిర్వహించి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు మద్దతు తెలియచేసారు. సంస్థ ఉద్యోగుల సంఘం కార్యదర్శి సాలస సత్యనారాయణ మాట్లాడుతూ సంస్థలో 3,4 తరగతుల ఉద్యోగుల నియామకాన్ని వెంటనే చేపట్టాలని,బీమా ప్రీమియం పై జీఎస్టీ ని తొలగించాలని, అల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు గుర్తింపు నివ్వాలని కోరారు.విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు గరికిపాటి బాపయ్య శర్మ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక చట్టాలలో మార్పులు చేస్తూ ప్రవేశ పెట్టిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు. ఏజెంట్స్ యూనియన్ నాయకులు పి.గోవింద్, పిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఏజెంట్స్ కమిషన్‌ను పెంచాలని, పాలసీ దారులకు బోనస్ పెంచాలని కోరారు. ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి వీరమల్లు అంజి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలోని జీవిత బీమా సంస్థను, పబ్లిక్ రంగ బ్యాంకులను కాపాడాలని కోరారు. సమావేశంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తోట పద్మ రావు, రమేష్, కిషోర్, సాయిరాం, పలువురు విశ్రాంత ఉద్యోగులు, పెద్ద ఎత్తున ఏజెంట్లు పాల్గొన్నారు.

స్తంభించిన బ్యాంకు కార్యకలాపాలు : సార్వత్రిక సమ్మె సందర్భంగా తాడేపల్లిగూడెం పరిసరప్రాంతాలలో బ్యాంకుల సమ్మె సంపూర్ణంగా జరిగింది. సమ్మెలో వున్న ఏఐబిఈఏబిఇ ఫి,

ఏఐబిఓఏ సంఘాలకు ఇతర బ్యాంకు సంఘాలు ఏఐబిఓ సి, ఎన్‌సిబిఈఐఎన్‌బిఈఎఫ్ సంఘాల మద్దతుతో బ్యాంకింగ్ కార్యకలాపాలు స్తంభించాయి .ప్రైవేట్,సహకార బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులలోకూడా బ్యాంకింగ్ కార్యకలా పాలు నిలిచిపోయాయి. సమ్మెచేస్తున్న ఉద్యోగులు స్టేట్ బ్యాంకు, ఇతర ప్రైవేట్ బ్యాంకుల వద్ద ధర్నాలు చేసి ఆ బ్యాంకులను మూయించివేశారు. ఏపీటీబీ ఈ ఫ్ రాష్ట్ర కార్యదర్శి టి వి సూర్యనారాయణ, కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్ ఎస్ ప్రసాద్, బి ఓ ఐ స్టాఫ్ యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బి.ఏడుకొండలు, ఏపీయూబిఐ ఉద్యోగసంఘ డిప్యూటీ రీజనల్ కార్యదర్శి బి. దివ్య, రజని, బ్యాంకు యూనియన్ రాష్ట్ర ఈసి సభ్యులు హెచ్ఎంకే చైతన్య, సెంట్రల్ బ్యాంకు నాయకులు వీ ఆర్ ఎస్ ఎన్ శాస్త్రి,కెనరా బ్యాంకు యూనియన్ నాయకులు కళ్యాణ్ చక్రవర్తి, యూబిఐ యూనియన్ నాయకులు లింగంపల్లి గాంధీ, పీ ఎన్ బీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

లింగపాలెం: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా లింగపాలెం మండలంలోని పలు యూనియన్లకు చెందిన బ్యాంకు సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. న్యాయమైన తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని ఈ సందర్భంగా వారు కోరారు. కొన్ని బ్యాంకులలోని సిబ్బంది విధులకు హాజరైనా నగదు లావాదేవీ లు నిలిపివేశారు. మండలంలోని కొన్ని బ్యాంకులు యథావిధిగా పనిచేశాయి.

భీమవరం: కార్మిక హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని,

రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడకపోతే పెద్ద పెట్టున ఉద్యమిస్తామని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి మల్లేశ్వరరావు, ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఏఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖాదర్ భాషా పాలకులను హెచ్చరించారు. కార్మిక సంఘాల దేశ వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో భీమవరంలో సార్వత్రిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లు అమలైతే కార్మికులు జీవించే హక్కును కోల్పోతారని కట్టుబానిసలవుతారని తెలిపారు. తొలుత మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి తహశీల్దార్ కార్యాలయం, ప్రకాశం చౌక్, అంబేద్కర్ సెంటర్ మీదుగా కార్మికులు పట్టణ వీధుల్లో కదం తొక్కారు. సమ్మెలో భాగంగా పోస్టాఫీసు, బ్యాంకులు, వాణిజ్య సంస్థలను మూసివేయించారు. ఏఐసిటియు నాయకులు కొల్లాబత్తుల మహంకాళి, ఎపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు వి.సాయిబాబా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యర్రంశెట్టి గిరిజాపతి తదితరులు మాట్లాడారు. ఎపియుడబ్ల్యుజె నాయకులు నూకల సత్యనారా యణ, వి.లింగమూర్తి, ఎబిఎన్ వర్మ, బి.అయ్యప్ప, మున్సిపల్ ,ఆక్వా, డ్రైవర్స్, మీటర్ రీడర్స్ అసోసియేషన్ నాయకులు నీలాపు చిత్తరంజన్, నీలాపు శ్రీను, బంగారు శివ, పాలా త్రిమూర్తులు, పోతుల యాకోబు, కొల్లాబత్తుల యోహాను, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో : ఉద్యోగ, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఏలూరు జిల్లా అధ్యక్షులు కూనపాముల విగ్నేష్ హెచ్చరించారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జంగారెడ్డిగూడెంలో ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్‌టియు అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వందలాది మందితో బస్టాండ్‌లో సభ జరిగింది. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే.విగ్నేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మానుకొండ జీవరత్నం, ఐఎఫ్‌టియు నాయకులు ఏరుబండి వీర్రాజు అధ్యక్షతన జరిగిన సభలో కే. విగ్నేష్, వి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేడు కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా పరిపాలన కొనసాగిస్తున్నదని అన్నారు. అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చారని ఇది దుర్మార్గమైన చర్య అని ఈ లేబర్ కోడ్లు ఉపసంహరించే వరకు దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కెవి రమణ, ఏఐటీయూసీ నాయకులు కుంచె వసంతరావు మాట్లాడుతూ నేడు కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో ఆదాని, అంబానీ చెప్పినట్లుగా నడుస్తూ అన్నివర్గాల ప్రజల హక్కులను హరించి వేస్తున్నారని విమర్శించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జేవీ రమణరాజు, ఐఎఫ్‌టియు పట్టణ కార్యదర్శి మొల్లేటి శ్రీను మాట్లాడారు. అంతకుముందు పాత పంచాయతీ కార్యాలయం పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుండి వందలాది మందితో భారీ ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుండి బుట్టాయిగూడెం రోడ్డు మీదుగా గంగానమ్మ గుడి నుండి ఆర్టీసీ బస్టాండ్ చేరుకుంది.ఈ కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి.బాలరాజు, డివైఎఫ్ఐ నాయకులు సూర్యకిరణ్, ఎస్.కె మాబూ సుభాని, అందుగుల ప్రభాకర్, ఏఐటీయూసీ నాయకులు కంతేటి వెంకట్రావు, నిమ్మల సుబ్బారావు, బొక్కా శ్రీనివాస్ పితాని సురేష్, తదితరులు నాయకత్వం వహించారు.

కుక్కునూరులో : బీజేపీ ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోది కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై అవకాశ వాదిగా

మారారని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య దుయ్యబట్టారు. కుక్కునూరు ప్రధాన రహదారిపై చేపట్టిన సార్వత్రిక సమ్మెలో ఆయన మాట్లాడారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక కార్యకలా పాలను నిరసిస్తూ సీపీఐ కుక్కునూరు మండల సమితి ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ కుక్కునూరు సహాయ కార్యదర్శి కూరా కుల బాబూరావు, సోడే పండు, యర్రంశెట్టి నాగేంద్రరావు, యర్నం సాయికిరణ్,కె. కల్లయ్య,చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

టి నరసాపురం: మోదీ నిరంకుశ పాలన నశించాలని సీపీఐ మండల కార్యదర్శి కొండముచ్చు శ్రీనివాస రావు అన్నారు. మక్కినవారిగూడెం గ్రామంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో

ముఠావర్కర్స్ యూనియన్ సభ్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ ఆందోళన నిర్వహించారు. ఈ సంద ర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మిక చట్టాలను కొనసాగించాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు కొనసాగించాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, హమాలీ కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముసునూరు కృష్ణారావు, పాలకొల్లు గంగాధర రావు, పాలకొల్లు ముత్యాలరావు,ఈడా శ్రీను, బైగాని ఏకాంబర రావు, కాళహస్తి సుబ్బారావు, కందుల కేశవ,టెక్కం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడిలో : నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై, కార్మిక హక్కుల పరిరక్షణకై దేశవ్యాప్త సమ్మెలో భాగంగా చింతలపూడి మండల కేంద్రంలో కార్మిక వర్గం విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఏఐటీయూసీ, సిఐటియు నాయ

కత్వంలో కార్మికులు స్థానిక బైపాస్ రోడ్డు నుండి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన జరిపారు. అనంతరం జరిగిన సభకు ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తుర్లపాటి బాబు,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నత్త వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సమ్మెకు మద్దతు తెలియజేస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించి యజమానులకు మేలు,కార్మిక వర్గానికి కీడు తలపెట్టిన ప్రభుత్వాలకు దేశవ్యాప్త కార్మిక వర్గ సమ్మె ఒక చెంప పెట్టని అన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు దొంత కృష్ణ మాట్లాడుతూ సమ్మెలో కార్మిక వర్గం తో పాటు దేశవ్యాప్తంగా రైతాంగం కూడా పాల్గొంటుందని అన్నారు. సిపిఐ మండల నాయకులు షేక్ కాలీషా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దానికి వంత పాడుతున్న రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మిక చట్టాలకు ఏమాత్రం గౌరవం ఇవ్వట్లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కంచర్ల గురవయ్య మాట్లాడారు. గోద్రెజ్ ఫ్యాక్టరీ యూనియన్ ప్రెసిడెంట్ పి. బాలకృష్ణ, అంగన్వాడి యూనియన్ నాయకురాలు గంధం అంజమ్మ, ఎన్. సరోజిని,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు

▶మిగతా 4లో..

కార్మిక లోకం (3వ పేజీ తరువాయి)

సిహెచ్. పుణ్యవతి, బి. సరళ, వివోఏల సంఘం నాయకురాలు ఆశ, ఆమని, మెప్మా సంఘం నాయకులు కృష్ణవేణి, రూన్నీ, మున్సిపల్ వర్కర్స్ నాయకులు రంగనాయకులు, వి.అనురాధ, టి. వల్లి, వంశీ, టి.రాజు, లాజరు, సత్యనారాయణ, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయి:సార్వత్రిక సమ్మె చారిత్రాత్మకమైనదని సీపీఐ నూజివీడు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ఐవి శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రమైన చాట్రాయిలో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. చాట్రాయి సెంటర్లో రాస్తారోకో చేసి భారతీయ స్టేట్ బ్యాంక్, కృష్ణ కోఆపరేటివ్ యూనియన్ బ్రాంచి కార్యాలయం వద్ద సభలు నిర్వహించారు. సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో శ్రీనివాస్ మాట్లాడుతూ నిరంతర పోరాటాల ద్వారానే 150

ఏళ్ల క్రితం 8 గంటల పని హక్కును సాధించుకున్నామన్నారు. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత 4 లేబర్ కోడ్‌లు అమలు చేయడం కార్మికుల హక్కును కాలరాయడమేనన్నారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గమైన ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం సాగించాల్సిన అవసరం ఉందన్నారు. 12 గంటలు పని చేయాలని కొత్త కొత్త జీవోలు శాసనాలు చేస్తున్నారని, వాటిని అమల్లోకి రాకుండా మనమంతా వ్యతిరేకించాలని అన్నారు. కార్యక్రమంలో కోఆపరేటివ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాకాల శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొమ్ము ఆనందం, సిపిఎం సీనియర్ నాయకులు చాగంటి రాజారావు, గజవల్లి వెంకటేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు ప్రమీల, ఆశా కార్యకర్తల సంఘం నాయకురాలు పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొడుకు మృతితో తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు

విశాలాంధ్ర-లింగపాలెం: ఆసరాగా ఉంటాడని ఎన్నో ఆశలు పెట్టుకున్న అమ్మానాన్నలకు విధి విషాదాన్ని మిగిల్చింది. పేదరికం అడ్డుగా ఉన్నా రెక్కల కష్టంతో కొడుకును చదివించారు తల్లిదండ్రులు. తనపై ఆశలు పెట్టుకొన్న అమ్మ నాన్నల కలలు నెరవేర్చాలని,తాను ఉన్నత స్థాయిలో ఉండాలని డిగ్రీ చదివిన ఈయువకుడు ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేసుకుంటూనే ఖాళీగా ఉండకుండా ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న లింగపాలెంకు చెందిన టి.త్రినాథ్(24) కుటుంబంపై విధి చిన్న చూపు చూడ టంతో ఈ కుటుంబంలో విషాదం అలముకుంది. సత్యనారాయణ, సరోజిని దంపతులకు ఒక్క కొడుకైన త్రినాథ్ చింతలపూడిలోని మెడికల్ షాపులో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు.ఈనెల5న మోటార్ సైకిల్ పై వస్తూ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. మోటార్ సైకిల్ గోతిలో పడటంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయాలవ్వటంతో స్థానికంగా వైద్యం చేయించి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు.చికిత్స పొందుతూ మూడు రోజుల తర్వాత మృతి చెందాడు.ఈవిషాద సంఘటన కుటుంబాన్ని కలచివేసింది. కొడుకు భవిష్యత్తు కోసం నిరుపేదలైన అమ్మానాన్న లు పడిన కష్టం అంతా, ఇంతా కాదని స్థానికులు అంటున్నారు. కొడుకు లేడని, ఇక రాడని తెలిసిన అమ్మానాన్నల ఆవేదన చెప్పనలవి కాకుండా ఉంది.

విజయవంతం చేయాలి (1వ పేజీ తరువాయి)

వరకు గల 13 జిల్లాలతో పాటు యానంకు చెందిన దాదాపు 22 వేల మంది అభ్యర్థులు ఈ రిక్రూట్మెంట్‌కు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

కాకినాడలో జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు : ఆగస్టు ఒకటి నుంచి 12వ తేదీ వరకు జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు కాకినాడ స్పోర్ట్స్ అథారిటీ మైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్‌లో జరగనున్నదన్నారు. ఈ ఛాంపియన్‌షిప్ పోటీలలో దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి సుమారుగా 500 మంది క్రీడాకారులు, 200 మంది సహాయక సిబ్బంది హాజరుకానున్నారని జిల్లా కలెక్టర్ వివరించారు.

నేడు మెగా పేరెంట్స్‌డే నిర్వహణకు సన్నద్ధం

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర -ఏలూరు: జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ డే సమావేశాలను అందరి సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సూచించారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, విద్యాశాఖ అధికారులతో మెగా పేరెంట్స్ డే నిర్వహణపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈనెల 10వ తేదీన నిర్వహించే మెగా పేరెంట్స్ సమావేశాల నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎటువంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1810 ప్రభుత్వ, 558 ప్రైవేటు పాఠశాలలు, 140 జూనియర్ కళాశాలల్లో మెగా పిటిఎం కు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనేలా ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమ నిర్వహణపై మార్గదర్శకాలను కలెక్టర్ దిశా, నిర్దేశం చేశారు. విద్యార్థులంతా స్కూల్ యూనిఫామ్‌తో హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థుల తల్లిపేరుతో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు. ముందస్తుగా వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించాలన్నారు. సమావేశం రోజుల తల్లిదండ్రులకు లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్ వంటి పోటీలు నిర్వహించాలన్నారు. తల్లికి వందనం లబ్దిదారులు తమ అభిప్రాయాలు తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్ఐఓ యోహాన్, డిఇఓ ఎం. వెంకటలక్ష్మమ్మ, సమగ్ర శిక్షా ఎపిసి పంకజ్ కుమార్, జిల్లాలోని పలు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో మాక్‌డ్రిల్ నిర్వహించాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: పరిశ్రమలను ప్రమాదరహితంగా నిర్వహించేందుకు నిబంధనల మేరకు మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి జిల్లా క్రైసిస్ గ్రూపు సభ్యులు, పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదకర కెమికల్స్ కలిగిన పరిశ్రమలు మూడు ఉన్నాయని, వాటిలో తణుకుది ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్, తణుకు జయలక్ష్మి ఫెర్టి లైజర్స్ నిర్వహణలో ఉన్నాయని, భీమవరం డెల్టా పేపర్ మిల్స్ లిమిటెడ్ మూసివేసినట్టు తెలిపారు. 34 పరిశ్రమలు సాధారణ ప్రమాదాన్ని కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. వీటిలో అమోనియం కెమికల్స్ ఫ్యాక్టరీ ప్రాంతం నుండి 1.5 కిలో మీటర్ల పరిధి దాటి విస్తరిస్తే జిల్లా యంత్రాంగం సంబంధిత అధికారులైన వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ, రెవిన్యూ, పోలీస్ తదితర వర్గాలను వినియోగించి ప్రమాదాన్ని నిరోధించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పరిశ్రమల ద్వారా ఏ విధమైన ప్రమాదాలు సంభవించలేదని, భవిష్యత్తులో కూడా పరిశ్రమల నిర్వహణ నిబంధనలను కచ్చితంగా పాటించి ప్రమాద రహిత జిల్లాగా ఉండేలా అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న 54 ప్రమాదకర పరిశ్రమల్లో జిల్లాస్థాయి కమిటీ 43 పరిశ్రమలను తనిఖీ చేసి ఆన్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ను రూపొందించిందన్నారు. భారీ ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఎదుర్కొనేందుకు పరిశ్రమల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలలో ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ ఆర్ డి ఎఫ్ బృందాలు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కె.వెంకటేశ్వర రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎ.శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ జి.గీతా బాయ్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలు బాధాకరం

విశాలాంధ్ర - కలిదిండి: కొవ్వూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని మట్టగుంట గ్రామంలో పాత్రికేయ సమావేశంలో శ్రీనివాస రావు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ నల్లపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడిన విధానం మహిళలను కించపరిచే విధంగా ఉన్నాయని తెలిపారు. వైసీపీ నాయకులకు మహిళ లంటే చిన్న చూపని అందువల్లనే తరచుగా ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి వెంకటేశ్వర రావు, మోకా రాంబాబు, తిరుమలశెట్టి ఈశ్వర పరశు రాముడు, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలు ఇప్పించేందుకు చర్యలు

విశాలాంధ్ర-లింగపాలెం: కౌలురైతులకు ప్రయోజనం కల్పించేందుకు ప్రభుత్వం అనేక విధానాలను ప్రవేశపెట్టిందని వీటిని కౌలు రైతులు సద్వినియోగించుకోవాలని చింతలపూడి డివిజన్ వ్యవసాయశాఖ సహాయ అధికారి వై. సుబ్బారావు తెలిపారు.

చింతలపూడి వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో దాదాపు 14,300 మందికి కౌలు కార్డులు ఇవ్వాల్సి ఉందని వీరిలో ఇప్పటికి 7 వేల మందికి పంపిణీ చేశామని అన్నారు. ఈ నెలాఖరుకు ప్రతి కౌలు రైతుకు కౌలు కార్డులు అందజేస్తామని తెలిపారు. కౌలు రైతులకు ఇచ్చే కార్డుల వల్ల ఎంతో ప్రయోజనం ఉందని అన్నారు.ప్రతి కౌలు రైతు బ్యాంకుల నుంచి రుణం పొందేందుకు అవకాశం ఉందని రుణాలు ఇచ్చేలా బ్యాంకు అధికారులతో సంప్రదింపులు చేస్తున్నామని అన్నారు. డివిజన్ పరిధిలో ఈ ఏడాది కౌలు రైతులకు ఖరీఫ్,రబీ సీజన్లకు రూ 1 కోటి రుణాలు ఇప్పించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని వీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కౌలు రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు డివిజన్ వ్యవసాయ అధికారి తెలిపారు. ధర్మాజీగూడెం యూనియన్ బ్యాంక్ మేనేజర్ రూపేంద్రతో కౌలు రైతుల రుణాలపై చర్చించారు. వీరితో పాటు మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రదీప్ కుమార్ ఉన్నారు.

అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల వివరాలు ప్రదర్శన

విశాలాంధ్ర- పాలకోడేరు : అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల వివరాలు రైతు సేవ కేంద్రాల వద్ద ప్రదర్శనకు ఉంచుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి. సంధ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ పథకానికి అర్హత ఉండి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని రైతులు వెంటనే రైతు సేవా కేంద్రంలోని గ్రీవెన్స్ పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలని, ఈ గ్రీవెన్స్ పోర్టల్ ఈనెల 12 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. రైతులకు పంట బీమా పథకం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందని వరి పండించే ప్రతి రైతు ఎకరాకు 210 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తద్వారా ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటకు నష్టం వాటిల్లినప్పుడు రైతు నష్టపోకుండా ఇన్సూరెన్స్ అనేది రైతుకు ఎంతో మేలు చేస్తుందని ఆమె అన్నారు.

రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాల కృషి

విశాలాంధ్ర -నరసాపురం: కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు.

బుధవారం మొగల్తూరు మండలం మొగల్తూరు పంచాయతీ పరిధి లో పోలీసు స్టేషన్ రోడ్డులోని పేట పాలెం, సంతోష్ నగర్ కాలనీ ప్రాంతాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధులతో మొగల్తూరు లో రోడ్ల నిర్మాణాల కు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వలవల నాని, ఎన్ తారక రామారావు, తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం టు అరుణాచలం రైలుకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -కైకలూరు: కైకలూరు రైల్వే స్టేషన్ లో నరసాపురం నుండి తిరువన్నామలై (అరుణాచలం) ప్రత్యేక రైలు ప్రతి బుధవారం కైకలూరులో మధ్యాహ్నం 2 గంటల 38 నిమిషాలకు వెళ్లే రైలుకు మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పెన్మెత్స త్రినాథ్ రాజు,డి.సి చైర్మన్ పొత్తూరి వాసురాజు,మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మంగినేని రామకృష్ణ, జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.కె.బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ తక్షణం రద్దు చేయాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిల భారత కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పని బంద్ చేసి కొవ్వూరు బస్టాండ్ నుండి విజయ విహార్, ఎల్ఐసి ఆఫీస్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్, విజయ విహార్, అల్లూరి సెంటర్ నందు మానవహారం నిర్వహించారు. కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మారుస్తున్న లేబర్ కోడ్ లు తక్షణం రద్దు చేయాలని ఏ రంగంలో పనిచేసే కార్మికుల కైనా కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టాన్ని పథకాలను అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి బీరా రవి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. సుందర్ బాబు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్. మాణిక్యంబ వి.శ్రీదేవి సిహెచ్.బ్రహ్మమ్మ భవాని బి.గౌతమి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మాణిక్ రెడ్డి హరిబాబు వర్రె సోమేశ్వరరావు రేఖ నాగేశ్వరరావు జొన్నల రాంబాబు వీరా త్రిమూర్తులు సిద్ది రెడ్డి బాపిరాజు మసకపల్లి శ్రీను కొమ్మన రాముడు జి శ్రీను కే కనకారావు భూపతి రవీంద్ర పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి

విశాలాంధ్ర - సీతానగరం: ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి అని రాజానగరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. బుధవారం మండలంలో పురుషోత్త పట్నం, రామచంద్రపురం, వంగలపూడి, సింగవరం గ్రామాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు గెద్దం తిమ్మరావు ఆధ్వర్యంలో బొడ్డు వెంకటరమణ చౌదరి ముఖ్య అతిథిగా సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా టీడీపీ నాయకులతో కలిసి పాద యాత్ర చేస్తూ ప్రజలకు కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ప్రజా అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యం అని నమ్మిన వ్యక్తి మన సీఎం చంద్రబాబు నాయుడుఅని అన్నారు. టీడీపీ నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజా అభిప్రాయ సేకరణ ఖచ్చిత త్వం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె వెంకటకృష్ణ చౌదరి (నల్లి), కాండ్రు శేఖర్, మీరా షరీఫ్ రాజు, సర్పంచ్ సంగన చినపోసియ్య, తొర్రిగడ్డ ఛైర్మన్ వేగి శ్రీనివాస్, వలవల రాజా, బాలకృష్ణ మొదలగు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్రం విడనాడాలి

విశాలాంధ్ర - నిడదవోలు : కేంద్రంలోని నరేంద్ర మోదీ అనుసరిస్తున్న కార్మిక , రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలను మోదీ ప్రభుత్వం విడనాడాలని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యులు రేఖా భాస్కరరావు అన్నారు. కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు పిలుపు మేరకు దేశ వ్యాప్తకార్మిక సంఘాల సమ్మె , గ్రామీణ భారత్ బంద్ లో భాగంగా నిడదవోలు లో ఏఐటియూసీ, సీపీఐ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ అనుసరిస్తున్న కార్మిక , రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేసిన సమ్మెలో భాగంగా నిర్వహించిన ప్రదర్శనలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక రైస్ మిల్ అసోసియేషన్ హాలులో ఏఐటియూసీ నిడదవోలు ఏరియా కార్యదర్శి మాముడూరి నాగేంద్ర వర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ఎ.ఐ.టియు.సి. రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యులు రేఖా భాస్కరరావు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దు చెయ్యాలని, కనీసవేతనం 26 వేలు , 8 గంటల పనిదినం, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్,ఆశా, అంగన్వాడీ,తదితర స్కీం వర్కర్లు ను రెగ్యులరైజేషన్ చెయ్యాలని కోరుతూ ఈ సమ్మె నిర్వహించామన్నారు. దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచిపెడుతూ , రక్షణ, అంతరిక్షం,బ్యాంకులు, రైల్వే, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు ,పోస్టల్, -బి ఎస్ ఎన్ ఎల్, ఎల్ ఐ సి ,బొగ్గు, విద్యుత్, భూగర్భ ఖనిజాలు,ఉక్కు , రోడ్లు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగి పోయిందని 15 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన నియమిస్తుందని రేఖా భాస్కర్ రావు అన్నారు. సభలో విశ్రాంత ఆర్టీసీ ఎంప్లాయిస్ రాష్ట్ర నాయకుడు ఎ.నరసింహారావు, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి మాముదూరి నాగేంద్ర వర ప్రసాద్లు మాట్లాడుతూ కార్మికవర్గం స్వాతంత్ర్యం వచ్చినప్పుడు నుండి ఇటువంటి పరిస్థితులనుఎప్పుడు ఎదుర్కొనలేదన్నారు., కార్మికులు పోరాటాలు ద్వారానే హక్కులు రక్షించుకోవాలన్నారు . కార్యక్రమంలో గన్నా బత్తుల సత్యనారాయణ . మెయిలిశ్రీను, రామిశెట్టి సత్తిబాబు, బీజా అప్పారావు, కోసూరి శ్రీను, మామిడి సన్యసిరావు , రొంగల శ్రీను, తూరుగోపు నాగేశ్వరరావు, కాకి అప్పల రాజు బొచ్చా ముద్దుకృష్ణ , బండారు రాంబాబు, కాకి దుర్గాప్రసాద్,బంగారు శ్రీహరి,పెంటపాటి వెంకట్రావు, బద్ది సూరిబాబు, చోడిశెట్టి లోవరాజు ,జల్లా వెంకటేశులు ,సంధ్యాల వీర్రాజు,పోలిమాటి తాతబ్బాయి, గాడిరవి, క్రివ్విడి మాణిక్యం క్రొవ్విడి నాగరాజు, క్రొవ్విడి మస్తాన్, మరపట్ల శేఖర్,చిడగం శ్రీనివాసు, ఉస్సే వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలు ఘనత చంద్రబాబుదే : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఎన్నికల హామీలను అమలుచేసి నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకే దక్కుతుందని రాజమహేం ద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 2వ డివిజన్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు, నాయకులు దొండపాటి సత్యంబాబు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, కంటిపూడి శ్రీనివాస్, మొకమాటి సత్యనారాయణ, తదితరులతో కలిసి డివిజన్ నాయకులు సలాది ఆనంద్, దొంగ నాగమణి, మిస్కా రాము, గణేష్ తదితరుల పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందచేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సత్వరం పరిష్కారం చేయాలని కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై ఆరా తీశారు. ఏడాదిలో ఏపీ ప్రభుత్వం సాధించిన విజయాలు.. రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ-4 కార్యక్రమాన్నిచంద్రబాబు ఏర్పాటు చేసి, దానిపై ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఏడాది కాలంలోనే నగరంలో రూ. 250 కోట్ల పనులు జరుగుతున్నాయన్నారు. అవన్నీ కూడా ప్రజల ఆలోచనలకు... వారి అవసరాలకు తగ్గట్టుగానే అభివృద్ధి పనులన్నీ జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేసి కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి ఎస్ భగత్ కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. బుధవారం దేవరపల్లిలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన మానవహారం అనంతరం సభ జరిగింది. దేవరపల్లి గోపాలపురం రోడ్డు నుంచి ర్యాలీ ప్రారంభమై దేవరపల్లి బస్టాండ్ వరకు జరిగింది. అనంతరం కళ్యాణ మండపం వద్ద సభను నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిఐటియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ టిపి లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేయడం మోదీ ప్రభుత్వానికి చెల్లిందన్నారు. కార్పొరేట్లకు కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నమే అన్నారు. సుప్రీంకోర్టు నిర్వచించినట్టుగా కార్మికులుగా స్కీం వర్కర్లను గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల గౌరవ అధ్యక్షురాలు మల్లెపూడి వెంకటలక్ష్మి ఏ ఎఫ్ టి యు న్యూ నాయకులు పి పెంటయ్య ఐకెపి వివోఏ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే స్వరూప రాణి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు తొర్లపాటి ఇందిరా, స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకురాలు గుంటూరు వరలక్ష్మి, గ్యాస్ డెలివరీ బాయ్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్, దేవరపల్లి టాక్సీ యూనియన్ నాయకులు రాపాక గంగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ నాయకులు టి ఉష రాణి, హమాలి యూనియన్ బుంగ గంగాధర్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అయినపర్తి శ్రీనివాసరావు. రైతు సంఘం మాజీ నాయకులు ఉండవల్లి కృష్ణారావు, వ్యవసాయం కార్మిక సంఘ నాయకులు కే రత్నాజీ, రైతు నాయకులు పెనుమనేని సత్యనారాయణ , సుభాష్ చంద్రబోస్లు సభలో మాట్లాడారు వివిధ రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-దేవరపల్లి: రీ సర్వేల ద్వారా భూ సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత పేర్కొన్నారు. దేవరపల్లి మండలం కురుకూరు గ్రామంలో బుధవారం సాయంత్రం రీ సర్వే పై గ్రామసభ జరిగింది. ఈ సభకు ఆర్డిఒ రాణి సుస్మిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ దేవరపల్లి మండలం కురుకూరు గ్రామంలో 2023 సంవత్సరంలో రీ సర్వేలో అనేక వ్యత్యాసాలు జరిగాయని ఆమె తెలిపారు. ముఖ్యంగా భూమి కొలతలు ఉండటం వలన గత ఏప్రిల్ నెలలో గ్రామస్తులు రైతులు సమస్యలు అధికారుల దృష్టికి తేవడంతో కురుకూరు గ్రామంలో గత ఏప్రిల్ నెలలో తిరిగి రీ సర్వే పనులు చేపట్టామని తెలిపారు. ఈ రీ సర్వేలో మూడు టీములు ఏర్పాటు చేయడం జరిగిందని, 6 నెలల కాలంలో భూ సమస్యలు పరిష్కారానికి కృషి చేయటం జరిగిందని తెలిపారు. సర్వేలో చిన్న చిన్న లోపాలు ఉంటాయని సమస్యలు ఉంటాయని ఎకరానికి ఐదు సెంట్లు తేడా ఉన్న అవి ప్రభుత్వ నిబంధనలో ఉన్నాయని తెలిపారు. 880 ఖాతాలు ఉన్నాయని 2536 ఎకరాలు కురుకురు గ్రామంలో ఉన్నాయని తెలిపారు. గ్రామంలో బౌండ్రి కూడా ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే 11 రోజులలో పరిష్కరించు కోవాలని తెలిపారు. గ్రామ సర్వేయర్తో గాని తాసిల్దార్ కి గాని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎస్ ఓ వెంకటేశ్వరరావు, దేవరపల్లి తహసీల్దార్ ఎం శ్రీనివాస్, మండల సర్వేయర్ ఢిల్లీ శ్వరరావు, గ్రామ సర్వేయర్ శివ భాస్కరరావు, సూపర్ రీ సర్వే డిటి ఆనందకుమార్ కార్యదర్శి పి సంధ్యారాణి, రైతులు అధికారులు పాల్గొన్నారు.

రెండు ఇసుక లారీల సీజ్

విశాలాంధ్ర -తాళ్లపూడి : తాళ్లపూడి మండలం తాళ్లపూడి, ప్రక్కిలంక రీచ్ ల నుండి ఎటువంటి బిల్లులు లేకుండా వెళుతున్న రెండు లారీలను టాస్క్ ఫోర్స్ ఎస్ఐ జరిపిన దాడుల్లో పట్టు బడ్డాయి. బిల్స్ లేకుండా ఇసుక అక్రమం గా రవాణా చేస్తున్న ఏపి37..3679, ఏపీ.37..5297 లారీలను గజ్జరం మూడు రోడ్ల కూడలి వద్ద తనిఖీ చేసి స్వాధీనం చేసుకుని తాళ్లపూడి పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏ.ఎస్సై. జి.గంగాధర రావ్ తెలిపారు.

పంచాయతీల అభివృద్ధికి సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలు

విశాలాంధ్ర : గోపాలపురం : గ్రామ పంచాయతీల సర్వతోముఖాభివృద్ధికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ఎంతగానో దోహదపడతాయని ఎంపీడీవో జి రాజు మనోహర్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీల అధికారులతో పంచాయితీ పురో గతి సూచిక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు అనం తరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి వివిధ లక్ష్యాలను అధిగమించుటకు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ద్వారా అధికారులు పనిచేయాలని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఎంపీడీవో అలేఖ్య సువర్చల, ఎంటీటీలుగా అత్తిలి వెంకట్రావు, ఎన్ సోమరాజు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు

విశాలాంధ్ర-దేవరపల్లి: నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని దుద్దుకూరులో కార్మిక సంఘాల రాస్తారోకో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులు ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం వైఖరి నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా దేవరపల్లి మండలం దుద్దుకూరులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది సుమారు అరగంటసేపు వాహనాల రాకపోకలు స్తంభించాయి కార్యక్రమంలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే మస్తాన్, ఐ ఎఫ్‌టియు నాయకుడు నాగేశ్వరరావు, ఏఐటియు నాయకులు సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక చట్టాలని అమలు చేయాలని కనీస వేతనం 26వేలు రూ. ఇవ్వాలని, అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని అన్నారు. కార్మిక వర్గం పై కేంద్ర ప్రభుత్వం వైఖరి నశించాలని లేబర్ కోడ్ లు రద్దు చేసి కార్మిక చట్టాల అమలు చేయకపోతే దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పికెవిఎస్ ఆకాష్, నాగార్జున, కార్తీక్, రాజశేఖర్, వీర్రాజు, శ్రీను, ఏఐసిటియు నాయకులు రాము , అప్పల నాయుడు,అప్పన్న, ఐఎన్‌టియుసి నాయకులు పైజుల్లా, దిలీప్ రాజు, సూరిబాబు, సందీప్ పాల్గొన్నారు.

మెగా పేరెంట్ మీట్‌కు ఏర్పాట్లు పూర్తి : డీఈవో

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌ని పురస్కరించుకొని శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంకి సంబంధించి, గురువారం షెడ్యూల్ ప్రకారం ఉన్నటువంటి మెనూ వెజిటేబుల్ రైస్ / పులావ్, ఆలు కుర్మా, ఉడికించిన గుడ్డు, రాగిజావని మాత్రమే విద్యార్థులకి, మెగా పేరెంట్ మీట్‌కు హాజరయ్యే విద్యార్థుల తల్లి తండ్రులకు, సంరక్షకులకి వండి వడ్డించడం జరుగుతుందని, ఈ మేరకు డైరెక్టర్, మిడ్ డే మీల్స్ మరియు స్కూల్ సానిటేషన్, ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ వారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని జిల్లా పాఠశాల విద్యాధికారి కె వాసుదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వారి ఆదేశాలు సూచనలు మేరకు పూర్తి స్థాయిలో సన్నద్ధం చెయ్యడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రతినిధులు పాల్గొని వారి విలువైన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరడం జరిగింద న్నారు. విద్యా ర్థుల ద్వారా తల్లితండ్రులకు, సంరక్షకులకు ఈ మెగా పేరెంట్ మీట్‌లో పాల్గొనాలని ఆహ్వానించడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 976 పాఠశాలలు మరియు 15 జూనియర్ కళాశాలల్లో శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలు జరుగు తున్నట్లు, మెగా పేరెంట్ మీట్ నేపథ్యంలో కొన్ని ప్రధానోపాధ్యాయులు (నమీం) తమ స్థాయి నుండి ఏజెన్సీలకు అదనపు ఆహారం ఇవ్వాలని సూచించినట్లుగా తెలుస్తోందన్నారు. విద్యార్థులకు ఆరోగ్యకర , పోషక విలువలు కలిగిన భోజనం అందచేయుట ప్రాధాన్యం అని తెలిపారు.

గ్రామ సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: గ్రామాలో సమస్యలు, అభివృద్ధిపై అధికారులు గ్రామ కార్యదర్శులు దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని దేవరపల్లి మండల పరిషత్ అధ్యక్షుడు కే వి కే దుర్గారావు పేర్కొన్నారు దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ పురోగతి చూచిక అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దేవరపల్లి మండలంలో గ్రామ కార్యదర్శులు అధికారులు సమావేశంలో ఎంపీపీ కెవికె దుర్గారావు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టాలన్నారు మంచినీటి పైపులైనులు లీకేజీలు లేకుండా చూడాలని స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలన్నారు. అలాగే గ్రామాల్లో వీధిలైట్లు సకాలంలో వెలిగేలాగా చూడాలన్నారు. దేవరపల్లి ఎంపీడీవో బి రాజారావు మాట్లాడుతూ మండలంలో అధికారులు గ్రామ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలో అధికారులు గ్రామ కార్యదర్శులకు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ షాజహాన్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ టిఆర్ఎస్ కుమారి, ఏపిఎం రోజా మాణిక్యం, ఎన్ఆర్ఈజీపి ఏపిఓ శ్రీనివాస్ , హౌసింగ్ ఏఈ విక్టర్, ఎంఈఓ తిరుమల దాసు, ఈఎస్డబ్ల్యువో సందీప్ సామ్యూల్, గ్రామ కార్యదర్శులు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలి :ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కొవ్వూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా ప్రజల్లోకి వెళ్లి అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు పట్టణంలోని 11వ వార్డులో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని, కొవ్వూరు పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె విజయవంతం

విశాలాంధ్ర - పిఠాపురం : కార్మికులకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కాకినాడ జిల్లా పిఠాపురంలో సీపీఐ, సిపిఎం, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా పిఠాపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి కార్మిక సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని కోటగుమ్మం సెంటర్ మీదుగా బంగారమ్మ రావిచెట్టు సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అదేవిధంగా పిఠాపురం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏఐటీయుసి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు దీక్షలు చేపట్టారు. తమ న్యాయమైన కోరికలను వెంటనే నెరవేర్చాలని నినాదాలు చేశారు. సిపిఐ సీనియర్ నాయకుడు కేశవరపు అప్పలరాజు, ఏఐటీయుసి నాయకుడు సాకా రామకృష్ణ పాత్రికేయులతో మాట్లాడుతూ కార్మికుల మెడకు గుదిబండలా నాలుగు లేబర్ కోట్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎనిమిది గంటలు పని దినంగా ప్రకటించాలని, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలన్నారు. అదే విధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ది జాంపేట కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి.,

నెం.46/బి, రాజమహేంద్రవరం.

124 వ సాధారణ మహాజన సభ నోటీసు

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., నెం 46/బి, జాంపేట, రాజమహేంద్రవరం వారి 124 వ సాధారణ మహాజన సమావేశమును ది. 27-07-2025 న అనగా ఆదివారం మధ్యాహ్నం గం॥ 3.00లకు యస్.కె.వి.టి. ఇంగ్లీష్ మీడియం స్కూల్, దానవాయిపేట, రాజమహేంద్రవరం నందు ఏర్పాటు చేయడమైనది. కావున ఈ సమావేశమునకు గౌరవ సభ్యులందరూ హాజరు కావలసినదిగా కోరడమైనది.

-: ఎజెండా అంశములు :-

1. బ్యాంకు యొక్క 2024-2025 సంవత్సరమునకు వార్షిక పరిపాలనా నివేదిక ఆమోదించుట గురించి.
2. బ్యాంకు యొక్క 2024-2025 సంవత్సరము ఆడిట్ రిపోర్టు, జమా ఖర్చులు, ఆస్తి అప్పుల పట్టిక మరియు లాభ నష్టముల ఖాతా ఆమోదించుట గురించి.
3. బ్యాంకు యొక్క 2026-2027 సంవత్సరమునకు ఆదాయ, వ్యయముల అంచనా బడ్జెట్ మరియు 2025-2026 సం॥నకు రివైజ్డ్ బడ్జెట్‌ను ఆమోదించుట గురించి.
4. బ్యాంకు యొక్క 2024-2025 సంవత్సరమునకు అంచనా బడ్జెట్‌కు మించి అయిన ఖర్చును ఆమోదించుట గురించి.
5. బ్యాంకు యొక్క 2024-2025 సంవత్సరమునకు బ్యాంకు ఆడిట్ రిపోర్టు ప్రకారం వచ్చిన నికర లాభమును బైలా 43 ప్రకారం పంపిణీ చేయుట గురించి.
6. బ్యాంకునకు 2025-2026 సంవత్సరమునకు అడ్మినిస్ట్రేటివ్ మరియు కంటింజెంట్ ఫండ్ ఏర్పాటు చేయు విషయము పరిశీలించి తీర్మానించుట గురించి.
7. ది.01-07-2024 తేదీ నుండి ది.30-06-2025 వరకు 'ఎ' తరగతి సభ్యులుగా చేర్చుకొనబడిన సభ్యుల జాబితా మరియు షేరుధనము వాపసు చేయబడిన 'ఎ' తరగతి సభ్యుల జాబితా రేటిఫై చేయుట గురించి.
8. బ్యాంకు యొక్క పాలకవర్గము వారిచే ది.01-07-2024 తేదీ నుండి ది.30-06-2025 తేదీ వరకు మంజూరు కాబడిన అప్పుల జాబితా రేటిఫై చేయుట గురించి.
9. ది.30-06-2025 నాటి బ్యాంకు డిపాజిట్లు, లోన్స్ & అడ్వాన్సులు మరియు ప్రభుత్వ సెక్యూరిటీలు, ఇతర బ్యాంకులలో పెట్టిన పెట్టుబడులను సమీక్షించుట గురించి.
10. బ్యాంకు యొక్క నిరర్థక ఆస్తులు (యన్.పి.ఎ) విషయమై చర్చించుట గురించి మరియు ది.30-06-2025 వరకు వాయిదా మీరిన బకాయిదారుల జాబితాను పరిశీలించుట గురించి.
11. బ్యాంకునకు 2025-2026 సంవత్సరమునకు కంకరెంట్ ఆడిటర్‌గా M/s. బి.వి.డి.యన్.యస్ & అసోసియేట్సు (చార్టర్డ్ ఎక్కౌంటెంట్స్) వారి నియామకమును రేటిఫై చేయుట గురించి.
12. రిజర్వు బ్యాంకు వారి సర్క్యులర్ ది 27.04.2021 లో నిర్దేశించిన విధముగ ప్రస్తుత 2025-26 ఆర్థిక సం॥నకు కూడా బ్యాంకు యొక్క స్టాట్యూటరీ ఆడిటర్ గా M/s ఏలూరి & అసోసియేట్స్‌ను నియామకము చేయుట గురించి.
13. అధ్యక్షుల వారి అనుమతితో ప్రవేశపెట్టబడు ఇతర విషయములపై చర్చించుట గురించి.

సంతకం Sd.........
యం.విజయ ప్రతాప్
ఇన్‌చార్జ్ సెక్రటరీ/ సి.ఇ.ఓ.

సంతకం Sd.........
బొమ్మన జయకుమార్
చైర్మన్

గమనిక :
1. మహాజన సభకు హాజరగు 'ఎ' తరగతి సభ్యులు తమ క్రొత్త సభ్యత్వ గుర్తింపు కార్డులను తప్పనిసరిగా తీసుకొనిరావలెను.
2. గౌరవ సభ్యుల చిరునామాలో మార్పులు ఉన్న యెడల బ్యాంకు సిబ్బందికి ఎప్పటికప్పుడు తెలుపవలెను.
3. గౌరవ సభ్యులు బ్యాంకు విషయములు తెలుసుకొనగోరిన యెడల మూడు రోజులు ముందుగా వ్రాత పూర్వకముగా ఇన్‌చార్జ్ సెక్రటరీ గారిని సంప్రదించవలెను.

రాజమహేంద్రవరం,
ది.10-07-2025.

హక్కుల సాధనకై ఆశా వర్కర్ల నిరసన

విశాలాంధ్ర - సీతానగరం: మండల రెవెన్యూ కార్యాలయంలో వద్ద బుదవారం మండల వ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లు మండల అధ్యక్షురాలు ఎమ్ కుమారి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయాలి, కనీస వేతనాలు చెల్లించాలి, కార్మికులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలి, ఒప్పంద జీవోలను ఇవ్వాలి, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలి, సంక్షేమ పథకాలు అమలు చేయాలి, పది లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ జ్యోతి, బి స్వరాజ్యలక్ష్మి, ఎమ్ వరలక్ష్మి పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF II ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM

IA 513/2024 OS 432/2017

BETWEEN

Union Bank of India (Erstwhile Andhra Bank) Rep. by its Chief Manager, Asset Recovery Branch, Town Kotha Road, Visakhapatnam-530 001. ... PETITIONER

AND

Noonela Appalaswamy (Died) and 10 Other's ... RESPONDENTS

NOTICE

1. **M/s. Hanuman Traders, Contractors, M/s. Bhagya Lakshmi Boiled and Raw Rice Mill,** Lakshmi Narsapur, Anaparthi mandal, E G District., **Rep. by its Managing Partner Thotakura Subba Rao, S/o. Apparao,** R/o. 67-20-F1, 8th street, Lal Bahudur nagar, Kakinada-533 003, E G District. **... Respondent 7**
2. **Thotakura Surya Chandra Rao, S/o. Kondayya,** aged not known, **Partner M/s. Hanuman Traders,** Down street, Peddabrahmadavam, E G District. **... Respondent 8**
3. **Naralasetty Pulla Rao, S/o.Ganga Rao,** aged not known, **Partner M/s. Hanuman Traders,** D.no.8-224, Station Road, Peddabrahmadavam, East Godavari District. **... Respondent 9**

Please take notice that the above named Petitioner filed a petition **I.A.513/2024 in O.S.432/2017** with a prayer to order substituted service of summons by way of paper publication in any local daily newspaper against you **(respondents 7 to 9).** The above matter stands posted to **12.08.2025.** You are therefore hereby called upon to appear before the court on **12.08.2025 at 10.30 AM** either in person or through an advocate, failing which the matter will be decided in your absence.

Date : 09.07.2025 **(M. RAMDAS) ADVOCATE**
VISAKHAPATNAM **Mobile: 93481 86105**

పంచాయతీల పురోగతిపై శిక్షణ

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రతి గ్రామ పంచాయతీ పురోగతి, సుస్థిరత సాధించేలా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ డివిల్పిఓ, ఎంపీడీవో ఏ రాజు పిలుపు నిచ్చారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచా యతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0, ఆర్థిక ఏడాదికి సంబంధించి పంచా యతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెం ట్లకు, ఏఎన్ఎంలకు, మండల లెవెల్ ఆఫీసర్లకు బుధవారం శిక్షణ నిర్వహించారు. మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్, కొప్పెల్ల పిహెచ్‌సి వైద్యాధికారిణి స్నేహలత, ఏపీఎం పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల ధర్నా

విశాలాంధ్ర - కాకినాడ, రామచంద్రపురం : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం ఎదురుగా ఉద్యోగులంతా ధర్నా నిర్వహిం చారు. గ్రామీణ తపాలా ఉద్యోగులను 8వ వేతన సంఘంలో చేర్చాలని, న్యూ పెన్షన్ స్కీమును రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, ఉద్యోగ, కార్మికుల హక్కులను కాపాడాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడ్హాక్ కమిటీ ట్రెజరర్ కామ్రేడ్ వై స్పర్జన్ రాజు, ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎస్‌వి మునేశ్వరరావు, కోశాధికారి వై కామేశ్వరి, నాయకులు బి వీరయ్య చౌదరి, జి రామకృష్ణ చౌదరిలు నాయకత్వం వహించారు. పోస్ట్మాన్ క్లాస్ ఫోర్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్వీ రమణ, వి రమణ, పట్టణ ఏఐటియుసి అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు, సిపిఐ కార్యదర్శి పెద్దిరెడ్డి రాము, ఎస్ విజయలక్ష్మి, తదితరులు ధర్నాను ఉద్దేశించి ప్రసంగించారు.

పోలీస్ మెడికల్ క్యాంప్ ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ క్రైమ్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల ప్రకారం ఏలూరు రేంజ్ ఐజీపీ జీవీజీ అశోక్ కుమార్ సూచనలతో కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గల పోలీస్ కన్వెన్షన్ హాల్ నందు పోలీస్ అధికారులకు, సిబ్బందికి మెగా మెడికల్ క్యాంప్‌ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపు కాకినాడ మెడికవర్ హాస్పిటల్ లాబ్స్, డాక్టర్స్ ద్వారా పోలీస్ మరియు సిబ్బందికి గుండె, కిడ్నీ, లివర్, బీపీ, షుగర్ మరియు అనేక రకాల వ్యాధులకు సంబంధించిన సుమారు 20 రకాలు వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందిన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, బందోబస్తులు, విధులను నిర్వర్తిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది, హెూం గార్డ్స్, మినిస్టరియల్ స్టాఫ్‌కు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ముందస్తుగా వ్యాధులను గుర్తించి, తద్వారా నివారించుటకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. పోలీస్ మెన్ వెల్ఫేర్‌లో భాగంగా ఈ వైద్య పరీక్షల క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదరపు ఎస్పీ అడ్మిన్ ఎంజేవీ భాస్కరరావు, అదనపు ఎస్పీ ఏఆర్ శ్రీనివాసరావు, కాకినాడ ఎస్ డీపీవో పాటిల్ దేవరాజ్, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా రంజక పాలనే లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రజా రంజక పాలనే లక్ష్యంగా సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో నడిపిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం మండలంలోని గుమ్మిలేరు, మోదుకూరు గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో నిర్వహించారు. ముందుగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, స్థానికంగా ఉన్న మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ ముందుకు సాగారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం పనిచేసే ప్రభుత్వమే కూటమి ప్రభుత్వమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్య శ్రామికుడని వ్యాఖ్యానించారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి వస్తున్న స్పందన చూసి వైసీపీ నేతలు బెంబేలెత్తుతున్నారని అభిప్రాయపడ్డారు. నాటి వైసిపి పాలనలో రాష్ట్రంలో భయానక వాతావరణం నెలకొని ఉండేదని, కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని ఎమ్మెల్యే బండారు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పెద్ద ఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం

విశాలాంధ్ర - కాకినాడ, రాజోలు : కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ, రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం మలికిపురంలో సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సార్వత్రిక సమ్మెను నిర్వహించారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లతో ఈ సార్వత్రిక సమ్మె జరిగింది. మలికిపురం సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అంగన్వాడీ, మిడ్ డే మిల్, వర్కర్లు ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సిఐటియు నాయకులు చవ్వాకుల సూర్యప్రకాశరావు, తాడి సుజాత, చింత ప్రసాద్, ఏఐటీయూసి నాయకులు దేవ రాజేంద్రప్రసాద్, చెల్లిబోయిన తాతారావు, దొండపాటి చిట్టి రాజు, కామిశెట్టి నాగార్జునరావు నాయకత్వం వహించారు.

పారిశ్రామిక సమ్మె జయప్రదం

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కాకినాడ రూరల్ పారిశ్రామిక ప్రాంతంలో జయప్రదం జరిగింది. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, ఓఎన్జిసి, ప్యారి సుగర్, రిలయన్స్, ఆయిల్ కంపెనీలు వివిధ పరిశ్రమలు ఎదుట కార్మికులు పెద్ద ఎత్తున నిరసన తెలియజేసి సమ్మె జయప్రదం చేశారు. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జట్టు వర్కర్స్ 600 మంది కార్మికులు స్వచ్ఛందంగా సమ్మె ప్రకటించి కోరమండల్ కంపెనీ గేటు ముందు నిరసన తెలియజేశారు. సర్పవరం జంక్షన్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించి అనంతరం విశాఖ డైరీ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ గోవిందరాజులు, సిఐటియు కాకినాడ రూరల్ కార్యదర్శి తొట్టిపూడి రాజా, సిహెచ్ అజయ్ కుమార్, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జట్టు వర్కర్ యూనియన్ ప్రెసిడెంట్ పి శ్రీనివాస్, అంగన్వాడీ యూనియన్ కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ కార్యదర్శి వీరమణి, ఆశా వర్కర్స్ యూనియన్ కాకినాడ రూరల్ కార్యదర్శి మొగలి బేబీ, మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం అత్యంత దారుణంగా రద్దు చేయడం నిరసనగా ఈ సమ్మె చేస్తున్నమన్నారు. దేశంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ 8 గంటల నుండి 10 గంటల పని పెంచాలని చేసిన నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు కాకినాడ రూరల్ నాయకులు అంబటి రామకృష్ణ, వి సూర్యం, చిట్టూరి విజయకుమార్ పరిశ్రమ కార్మికులు సత్యనారాయణ, బలరాం, సంగీతరావు, శ్రీహరి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ పాలసీలపై జిఎస్టీని రద్దు చేయాలి

విశాలాంధ్ర - అమలాపురం : అన్ని కార్మికసంఘాల దేశవ్యాప్త సమ్మెలో మన ఎల్ఐసి ఏవోఇ యూనియన్ అమలాపురం పాల్గొనడం జరిగింది. మన డిమాండ్స్ ఎల్ఐసి పాలసీలపై జిఎస్టిని రద్దు చేయాలి, ఎల్ఐసి పాలసీలపై బోనస్‌లను పెంచాలి, ఎల్ఐసి ఏజెంట్లకు కనీస పెన్షన్ తొమ్మిది వేలు నిర్ణయించాలి ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటి కరణను నిలుపు దలచేయాలి, మరియు ఇన్సూరెన్స్ రంగంలో 100% ఎఫ్డిఐ పెంపు మొదలగు సమస్యలపై ర్యాలీగా పాల్గొని నినాదాలు, ఇవ్వడం జరిగింది. ఏఓఇ యూనియన్ అధ్యక్షులు ఎస్ వీరభద్రరావు, సెక్రెటరీ జి వినాయకరావు, ట్రెజరర్ డి శివ స్వామి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏ నాగేంద్ర కుమార్, వైస్ ప్రెసిడెంట్ పి కనకమహాలక్ష్మి, కే మధు ఏ బాబ్జి, ఎల్‌వివి లక్ష్మి, అమలాపురం ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పిఆర్‌కె అర్జున్, సెక్రటరీ ఏఏ వీరేంద్ర, జాయింట్ సెక్రెటరీ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

పేదవాని సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం



విశాలాంధ్ర - కాకినాడ : పేదవాని సొంతింటి కల నెరవేర్చే దిశగా కోటమి ప్రభుత్వం పనిచేస్తుందని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్లు అలాగే పట్టణాలలో రెండు సెంట్లు ఇస్తామని చెప్పిన హామీ ప్రకారం హామీని కచ్చితంగా నెరవేరుస్తారని బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కాకినాడ రూరల్ సీనియర్ నాయకులు పాయకరావుపేట పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఇంద్రపాలెం పదవ వార్డులో గ్రామ శాఖ అధ్యక్షుడిగా నియమించబడిన పిల్లి వెంకట రమణమ్మ, తెలుగుదేశం ప్రకాష్‌రావు తదితరులతో కలిసి ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం గురించి వివరించారు.ఈకార్యక్రమంలో ఆనంత, మురళి, అరుణ రమణమ్మ, చెల్లుబోయిన సూర్య ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

సొసైటీలకు త్రిసభ్య కమిటీల నియామకం

విశాలాంధ్ర - కరప : కరప మండలంలో ఖాళీగా ఉన్న సొసైటీలకు చైర్మన్, పర్సన్లను, నియామకం చేయడం జరిగింది. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ జనసేన పార్టీలో కష్టపడి పని చేసిన నాయకులకు ఈ పదవులను కట్టబెట్టడం జరిగింది. కరప పిఎసిఎస్ అధ్యక్షుడిగా సైనవరపు భవాని శంకర్ నియమించగా, పెనుగుదురు పిఎసిఎస్‌కు రెడ్డిపల్లి నారాయణరావు అధ్యక్షుడిగా, కూరాడ పిఎసిఎస్ అధ్యక్షుడిగా వెలుగుబంట్ల సూరిబాబును, జెడ్ భావారం, గంటా వీరన్న చౌదరి, వేములవాడ పిఎసిఎస్ అధ్యక్షునిగా, దూడల నారాయుడు నియమితులయ్యారు. ఎమ్మెల్యే నానాజీకి పదవులు పొందిన నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల జనసేన నాయకులు భోగిరెడ్డి కొండబాబు, వై పండు, భోగి రెడ్డి గంగాధర్, ముద్రగడ రమేష్, తదితర నాయకులు హర్షం వ్యక్తం చేశారు. :

కరపలో సమ్మె విజయవంతం

విశాలాంధ్ర - కరప : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కరపలో బుధవారం మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు నిర్వహించిన సమ్మె విజయవంతంగా జరిగింది. జిల్లా కార్మిక సంఘం నుండి సిహెచ్ రమణి హాజరయ్యారు. స్థానిక తాహశిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ పి వీరవేణి, ఎం వరలక్ష్మి, ఆశ ఆర్ వెంకటలక్ష్మి, విజయ్ కుమారి, శివ దుర్గ, ఆటో అనుసూరి వెంకన్న బాబు, ముద్రగడ వీరబాబు, వివోఏలు టి పద్మ, సత్య, శ్రీలక్ష్మి, మిడ్ డే మీల్స్, సొసైటీల కార్యదర్శులు రాయుడు చిట్టిబాబు, యుటిఎఫ్ పేపకాయల రాజబాబు, ఐద్వా మహాలక్ష్మి, ఉపాధి హామీ కూలీలు వ్యవసాయ కార్మిక సంఘం, పంచాయితీ కార్మికులు నాయకులు పి రాజు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో మునిసిపల్ కార్మికులు

విశాలాంధ్ర - సామర్లకోట : దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా వివిధ కేంద్రకార్మిక సంఘాలు పిలుపుమేరకు సామర్లకోట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మున్సిపల్ కార్మికులు ముందుగా ధర్నా చేసి అక్కడ నుండి ఊరేగింపుగా బల్ల మార్కెట్ సెంటర్‌కు చేరుకున్నారు. అనంతరం ఏఐటీయూసీ నాయకులు, సీపీఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, పెద్దిరెడ్డి సత్యనారాయణలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ రోజున కార్మికులు సమ్మె చేస్తున్నారని లేబర్ చట్టాల మార్పును ఉపసంహరించుకోవాలని అదేవిధంగా ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజానాట్యమండలి కళాకారులు మడగల రమణ, పెదిరెడ్ల అర్జున్ రావు, సప్ప సూరిబాబు తదితరులు విప్లవ గేయాలు తో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల నాయకుడు కిషోర్ బచ్చ శీను, చిన్న, మహిళ కార్మికులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనపై శిక్షణ

విశాలాంధ్ర - కరప : స్థానిక మండల ప్రజా పరిషత్ చంద్రన్న సమావేశ మందిరం నందు మండల అభివృద్ధి అధికారిని ఎం అనుపమ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికా రులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఐసిడిఎస్, ఏపీవో వెలుగు, ఫిషరీస్, రెవెన్యూ మొదలగు డిపార్ట్మెంట్లతో పంచాయితీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్‌పై శిక్షణ అందించడం జరిగిందని ఎంపీడీవో పేర్కొన్నారు. శిక్షకులుగా డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు, రాంజీ శిక్షణ అందించారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధితో ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.

అధికారులకు రెడ్ క్రాస్ అవార్డులు

విశాలాంధ్ర -భీమవరం: గవర్నర్, రాష్ట్ర రెడ్ క్రాస్ అధ్యక్షులు ఎస్.అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ముగ్గురు జిల్లా అధికారులు రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన రెడ్ క్రాస్ సొసైటీ శాఖ వార్షిక సర్వసభ్య సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డీఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.ఎస్.ఎస్. వేణుగోపాల్, రిటైర్డ్ జిల్లా విద్యా అధికారి ఆర్.వి. రమణ అవార్డులు అందుకున్నారు. ఇదే సందర్భంలో రెడ్ క్రాస్ సొసైటీ 'ఉత్తమ జిల్లా అవార్డు' ను జిల్లా చైర్మన్ డాక్టర్ రాంభద్రిరాజు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. రెడ్ క్రాస్ నిధుల సేకరణలో విశేష కృషి చేసిన ముగ్గురు జిల్లా అధికారులను రాష్ట్ర గవర్నర్ ప్రత్యేకంగా మెడల్స్‌తో సత్కరించారు. కలెక్టర్, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షురాలు చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి జిల్లా రెడ్ క్రాస్ టీంను అభినందించి, అవార్డు పొందిన అధికారులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపి జిల్లాలో జూనియర్, యువ రెడ్‌క్రాస్ కార్యకలాపాలను విస్తరించాలని పిలుపునిచ్చారు.

624 ఎకరాల్లో అక్రమ సాగు : చింతమనేని

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : కొల్లేరు ప్రాంతంలో 624 ఎకరాల్లో మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరి అక్రమ చేపల చెరువులు సాగు చేసి, కొల్లేరు ప్రజలకు ఇవ్వాల్సిన కోట్లాది రూపాయలు ఎగవేసి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొల్లేరు ప్రజల విషయంలో అబ్బాయి చౌదరి చేసిన అన్యాయాన్ని బట్టబయలు చేస్తామని, ఈ విషయంలో బహిరంగ చర్చకు రావాలని చింతమనేని సవాలు విసిరారు. కొల్లేరు ప్రజలకు చెల్లించాల్సిన కోట్లాది రూపాయలు అబ్బాయి చౌదరి ఇచ్చేవరకు వారి తరపున పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. వైసీపీ దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరి కొల్లేరు ప్రాంతంలో స్థానికుల చెరువులకు సొమ్ము చెల్లించాలని కోరుతూ ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద భారీ ఎత్తున కొల్లేరు వాసులు బుధవారం ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అక్కడే వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా శిబిరాన్ని సందర్శించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ కొల్లేరు ప్రజలను మోసం చేసి కోట్లాది రూపాయలు ఎగ్గొట్టి, అక్రమాలకి పాల్పడిన కొఠారు అబ్బయ్య చౌదరి సహా అతని గ్యాంగ్‌ను జైలుకు పంపి తీరుతామన్నారు. కొల్లేరు అంశంలో మీరు కోట్ల రూపాయలు దోపిడి చేసింది నిజం కాకపోతే కొటారు రామచంద్ర రావుతో పర్వతనేని బాబ్జీ, రంగ రాజు ద్వారా రాయబారాలు జరిపింది నిజం కాదా అంటూ ప్రశ్నించారు. అంతేకాకుండా కొటారు రామచంద్ర రావు కొల్లేరు ప్రజలకు రూ.5 కోట్లు చెల్లిస్తామని పెద్దల సమక్షంలో క్షమాపణ కోరిన విషయం వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. 13 నెలలుగా నియోజకవర్గాన్ని వదిలి, మీ వైసిపి నాయకుల బాగోగులు వదిలి వెళ్ళిపోయిన అబ్బాయి చౌదరి ఇప్పుడు మళ్ళీ తాను రాజకీయాల్లో ఉన్నానని చెప్పుకోవటానికి కూటమి ప్రభుత్వం మీద, నాయకుల మీద బురద జల్లడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజల సొమ్ము ఎగ్గొట్టి కొఠారుకు ప్రాణ భయం ఉందని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని చింతమనేని ఎద్దేవా చేశారు. మీడియా సమావేశాలు నిర్వహించి, విషయాలను వక్రీకరించి మాట్లాడుతున్నారని, ఇది ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇష్టారాజ్యంగా ప్రజలపై దౌర్జన్యాలు చేస్తూ, మహిళల మీద సైతం తప్పుడు కేసులు బనాయించి ప్రజలను ఇబ్బంది పెట్టిన అబ్బాయి చౌదరికి నియోజకవర్గంలో శాంతిభద్రతల గురించి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభాకర్ వెంట దెందులూరు ఏఎంసీ చైర్మన్ గారపాటి రామ సీత, టిడిపి నాయకులు నేతల రవి, ఇతర టిడిపి నాయకులు, కొల్లేరు మహిళలు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం

విశాలాంధ్ర - రాజోలు : కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా బుధవారం రాజోలు మండలంలో వివిధ కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం అయ్యింది. తొలుత రాజోలు తహసీల్దార్ కార్యాలయం నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని,అనవసరమైన యాప్‌లు రద్దు చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేలు చేయాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ని ఆశలుగా మార్చాలని, ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులు, నైట్ వాచ్ మెన్‌లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయ బద్దమైన కోర్కెల పరిష్కరించాలని తహసీల్దార్ భాస్కర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామ చంద్రరావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు పి అన్నపూర్ణ, సుచిత్ర, వరలక్ష్మి, ఆశావర్కర్లు మేరీ కుమారి, వెంకట లక్ష్మి, రత్న కుమారి, శానిటేషన్ సిబ్బంది రమాదేవి, దుర్గ, వెంకట లక్ష్మి, మధ్యాహ్న భోజన సిబ్బంది లీలావతి, సత్యవతి, జయలక్ష్మి, నైట్ వాచ్ మెన్‌లు సత్యనారాయణ, వివిఎన్ మూర్తి పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లు తక్షణమే రద్దు చేయాలి

విశాలాంధ్ర - అమలాపురం : దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు , ప్రజాసంఘాలు పిలుపులో భాగంగా అమలాపురం సిఐటియు, ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమలాపురం బస్టాండ్ నుంచి గడియార స్తంభం సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. గడియార స్తంభం సెంటర్ వద్ద జరిగిన సభలో గోదావరి జిల్లాల మాజీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళవెంకటేశ్వరరావు, పూర్వ ఏఐటియుసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే సత్తిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనేక ఏళ్లుగా పోరాటాలు ఉద్యమాలు చేసి సాధించుకున్న లేబర్ చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చి కార్మికులను దోచుకునేందుకు ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విచ్ఛిన్నకర విధానాలు నశించాలని లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే విధంగా కార్పొరేట్ కంపెనీలకు ఊడిగంచేసే విధంగా చట్టాలను మార్పు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు, సిఐటియు, ఏఐటియుసి, రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం, ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్నం భోజన కార్మికులు, బేవరేజ్ హమాలీ కార్మికులు, ఆటో వర్కర్లు, యూనియన్ వ్యవసాయకార్మిక సంఘం, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్, ఆర్టిసి ఉద్యోగులు, మెడికల్ రిప్స్ యూనియన్ తదితర సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వీవీ సుబ్బారావు,ఆర్టీసీ యూనియన్ నాయకులు ప్రసాద్ , వివిధ ప్రజాసంఘాల నాయకులు వాసంశెట్టి సత్తిరాజు, ఉటాల వెంకటేష్, మోకా శ్రీనివాస్, నిమ్మకాయల శ్రీనివాస్, ఎం బాస్కరరావు, మామిడిశెట్టి వెంకటేశ్వరరావు, జి దైవకృప, పార్వతి, బి ఈశ్వరి, లోవలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

సార్వత్రిక సమ్మె విజయవంతం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. ముమ్మిడివరం ఏఐటీ యూసీ, సిఐటియు సంఘం సంయుక్తంగా తలపెట్టిన ఈ సమ్మె ప్రజల స్వచ్ఛంద మద్దతుతో సంపూర్ణంగా విజయవంతమైంది. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉదయం నుంచి వివిధ ప్రజా సంఘాల సభ్యులు ఎర్ర జండాలతో పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నా చేశారు. సీపీఐ ప్రధాన కార్యదర్శి శీలం వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను భరించలేనీ ప్రజల ఆగ్రహావేశాలలో కేంద్ర ప్రభుత్వ మతోన్మాద కోటలు బద్దలయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. విశాఖ ఉక్కుతో సహా అనేక కంపెనీలు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలి, కనీస వేతనాలు 26 వేలకు పెంచాలని, మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. అనంతరం ముమ్మిడివరం పట్టణ మెయిన్ రోడ్ గుండా కాశివారి తూము వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వనచర్ల విజయకుమార్, పలివెల రాంబాబు, పాము బాలయ్య, సఖిలే సూర్యనారాయణ, గుదే దుర్గాప్రసాద్, గన్నాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు, కొబ్బరి వలుపు కార్మికులు, ఆటో యూనియన్ సంఘ సభ్యులు, హమాలీ యూనియన్ -ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు తదితర కార్మిక, ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలు గుర్తింపు : కలెక్టర్

విశాలాంధ్ర - పెద్దాపురం : -పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో ముచ్చటించి వారి అవసరాలను స్వయంగా నోట్ చేసుకున్న జిల్లా కలెక్టర్ పేదరిక నిర్మూలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ4 కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలో 1.02 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ4 కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మార్గదర్శిగా తాను స్వీకరించిన బంగారు కుటుంబాలలో మూడు కుటుంబాలను మంగళవారం ఆయన సందర్శించారు. తొలుత పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామం సుబ్బారాయుడుపేటలోని దొండపాటి చార్లెస్ కుటుంబాన్ని, జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం ఏనుగులమ్మ తల్లి గుడి దగ్గర ఉన్న శాంతా నాగదుర్గ, ప్రత్తిపాడు మండలం ప్రతిపాడు గ్రామంలోని మాదే రమణ కుటుంబాలను జిల్లా కలెక్టర్..అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆ కుటుంబ సభ్యులతో ఏకాంతంగా సమావేశమై వారి అవసరాలు, ప్రస్తుత కుటుంబ ఆర్థిక పరిస్థితిని, ప్రభుత్వం నుంచి అందుతున్న ఇంటింటికీ కుళా యి, విద్యుత్తు కనెక్షన్లు, దీపం-2, రేషన్ సరుకులు, ఇతర సదుపాయాలు, సామాజిక ఫించను సక్ర మంగా అనుకుందా..తల్లికి వందనం, విద్యార్థి మిత్ర కిట్లు ఇతర సంక్షేమ పథకాల వివరాలను ఆరా తీశారు. వడ్లమూరు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పేదరికం లేని సమాజ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిం దన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు మార్గదర్శకులుగా. బంగారు కుటుంబా లను దత్తత స్వీకరించే కార్యక్రమాన్ని చేపట్టడ జరుగుతుం దన్నారు. జిల్లా కలెక్టర్‌గా తాను ఐదు బంగారు కుటుంబాలను స్వీకరించడం జరిగిందన్నారు. సాయం చేసే వారిని మార్గదర్శిగా, సాయం పొందే వారిని బంగారు కుటుంబంగా పిలవడం జరుగు తుందన్నారు. పీ4 కార్యక్రమం కింద కాకినాడ జిల్లాలో 1.2 లక్షల బంగారు కుటుం బాలను గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రానున్న వారం రోజుల్లో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బంగారు కుటుంబాలను స్వీకరించడం జరుగు తుందని జిల్లాలో ఇప్పటివరకు 1,710 బంగారు కుటుంబాలను మార్గదర్శకులు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పెద్దాపురం ఆర్డీవో కె శ్రీరమణి, జిల్లా ప్రణాళిక అధికారి పీ త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ శ్రీనివాసు, పెద్దాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు తహశీల్దార్లు, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని వినతి

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు (సిఎస్ఆర్ ఫండ్స్) మంజూరు చేయాలని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్‌కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలోని కార్యాలయంలో పంకజ్ జైన్ ను ఎంపీ మహేష్ బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో స్మశాన వాటికలను అభివృద్ధి చేసేందుకు, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన పరికరాలు సమకూర్చడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు విడుదల చేయాలని ఎంపీ విన్నవించారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో చేపట్టాల్సిన ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలను పంకజ్ జైన్‌తో ఎంపీ మహేష్ చర్చించారు. దీనిపై పంకజ్ జైన్ నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల తరపున నిధుల మంజూరుకు సంబంధించి అంచనాల నివేదికలను జిల్లా కలెక్టర్ ద్వారా రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు ఎంపీ స్పష్టం చేశారు.

సంవత్సరకాలం పాలన పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-సామర్లకోట : సంవత్సరకాలం పాలన పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం, పొంతన లేని పాలన కొనసాగిస్తుందని, ఆ పాలన వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏదీ లేదని, ఎన్నికల సమయంలోని మేనిఫెస్టోను పక్కనపెట్టి పొంతన లేని జవాబులు చెబుతూ ప్రస్తుత ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వైసీపీ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా ఎద్దేవా చేశారు.సామర్లకోట పూర్ణ కళ్యాణమండపంలో వైసీపీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం బుధ వారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైసీపీ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా,మాజీ కాకినాడ పార్లమెంటరీ పరిశీలకులు దాట్ల సూర్యనారాయణ రాజు, వైసీపీ రాష్ట్ర యువత అధ్యక్షుడు జక్కంపూడి రాజా, తదితరులు పాల్గొన్నారు. తొలుత కార్యక్రమంలో జ్యోతిని వెలిగించి, వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పెద్దాపురం నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దవులూరి దొరబాబు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి పొంతన లేని అసంబద్ధమైన మాటలతో కూటమి ప్రభుత్వం బూటకపు రాజకీయం చేస్తుందన్నారు. తమ ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాల కాలంలో రైతన్నకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి మొదటి ఏడవలోని రూ. 13,500 చొప్పున సహకారం అందించి నాలుగేళ్ల కాలంలో హామీకి మించి రూ. 67,500 ప్రతి రైతన్నకు సాయం అందించినట్టు చెప్పారు. దేవాదాయ శాఖ భూములను సాగు చేసుకునే అవకాశాన్ని రైతులకు కల్పించామన్నారు. పట్టణ మహిళా అధ్యక్షురాలు పాలిక కుసుమ చంటిబాబు, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ,నెక్కంటి సాయి ప్రసాద్, ఊబా జాన్ మోజెస్ ,నియోజకవర్గ పరిధిలోని నాయకులు, పార్టీ కౌన్సిలర్లు, జిల్లా నలుమూలల నుంచి విచ్చేసి పాల్గొన్నారు.

నేరాలపై సమీక్ష

విశాలాంధ్ర - కాకినాడ : 8న డిప్యూటీ కమిషనర్ Prohibition & Excise కాకినాడ, (ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా) వై చైతన్య మురళి ఆధ్వర్యంలో నేర సమీక్షా సమావేశం కాకినాడ నందు నిర్వహించారు. ఈ సమావేశంలో 23 తేదిన డాబిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం పేరూరు గ్రామంలో స్పూరియాస్ లిక్కర్ కేసును ఎంతో శ్రమించి చాక చక్యంగా పట్టుకున్న Prohibition & Excise సబ్ ఇన్స్పెక్టర్ కె రవితేజ, కానిస్టేబుళ్ళులను డిప్యూటీ హనుమంతరావు నాయుడు, వీ భవనారాయణలను కమిషనర్ వై చైతన్య మురళి సన్మానించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో 10 మంది ముద్దాయిలను అరెస్టు చేసి 1065 లీటర్ల స్పిరిట్‌ను, 125 Ac black classic whisky spurious లిక్కర్ bottles (180 ml size)లను ఒక లీటరు స్పూరియాస్ లూసు లిక్కర్‌ను, ఒక ఇరాస్ కేప్ సీలింగ్ మిషన్ను, 6000 ఖాళీ బాటిల్స్‌ను, 6000 కాప్స్‌ను, ఒక కేజీ కేరమిల్‌ను, ఒక ఆటోను స్వాధీన పరుచుకున్నారు. ఈ కేసులో స్వాధీనం చేసుకున్న స్పిరిట్‌ను హైదరాబాద్ నుంచి తెచ్చినట్లు గుర్తించి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి హైదరాబాద్ పంపించి దర్యాప్తు చేయిస్తున్నారు. ఈ కేసు దర్యాప్తు చేసే సమయంలో ముద్దాయిలు ఇచ్చిన సమాచారం పై పాలకొల్లు (పశ్చిమ గోదావరి జిల్లా), పాయకరావుపేట (అనకాపల్లి జిల్లా), కావాలి (నెల్లూరు జిల్లా) Prohibition & Excise stations నందు స్పూరియాస్ లిక్కర్ కేసులను కనుగొనడం జరిగింది.

పారిశుధ్య పరిస్థితులపై అధికారుల పర్యటన

విశాలాంధ్ర-ఆత్రేయపురం : ఆత్రేయపురం గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించేందుకు అధికారులు గ్రామాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి ఎస్‌టివి రాజేశ్వర రావు (కొత్తపేట), ఎంపీడీఓ బికెఎన్‌ఎస్ వెంకట రామన్ మరియు డిప్యూటీ ఎంపీడీఓ డి చిన్న అబ్బులు పాల్గొన్నారు.వారు గ్రామంలో సాగిన తనిఖీల్లో మాట్లాడుతూ, గ్రామ జనాభా 6,022 కాగా గృహాల సంఖ్య 2,226 ఉందని, పారిశుధ్య నిర్వహణ కోసం 4 మంది కార్మికులు విధుల్లో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. వారానికి రెండు సార్లు ఇంటింటికీ చెత్త సేకరణ చేపడుతున్నారని, ఇందుకోసం ఒక ట్రాక్టర్, రెండు ట్రై సైకిళ్లు వినియోగిస్తున్నట్టు పేర్కొన్నారు. గ్రామస్థులు పారిశుధ్యంపై సంతృప్తిగా ఉన్నట్టు అధికారుల బృందం పేర్కొంది. పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

రైతులకు, డీలర్లకు వ్యవశాఖ ఏ.డి సూచనలు

విశాలాంధ్ర- తాళ్లపూడి : రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు మాత్రమే విక్రయించాలి అని వ్యవసాయ శాఖ ఏ.డి సి.ఎచ్.శ్రీనివాస్ తాళ్లపూడి మండల ఫెర్టిలైజర్ షాప్ ల యజమానులకు సూచించారు. తాళ్లపూడి మండలం లో పొలం పిలుస్తోంది అనే కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లు కొవ్వూరు వ్యవసాయ శాఖ ఏ.డి శ్రీనివాస్ డీలర్లకు సమావేశం ఏర్పాటు చేసి రైతులకు సరఫరా చేసే నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు మాత్రమే విక్రయించాలని, ఎరువులు ఈ.పాస్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేయాలని, రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వవలెనని, ఎం.ఆర్.పి కి మించి అమ్మకాలు చేపట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా మలకపల్లి లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత కలిగి వివిధ కారణాల వలన ఇంకనూ పోర్టల్ నందు నమోదు కాని రైతులు ఈ నెల 13వ తేదీ లోపు రైతు సేవా కేంద్రాల ద్వారా (గ్రీవెన్స్ ద్వారా నమోదు చేసుకోవాలసినదిగా తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయా ధికారి రుచిత, గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి, రైతులు పాల్గొన్నారు.

వాడపల్లి దేవస్థానంలో స్వచ్ఛ భారత్ సమావేశం

ప్లాస్టిక్ రహిత ఆలయ పరిసరాలకై అధికారులు కృషి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో బుధవారం "స్వచ్ఛ భారత్" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సమావేశానికి తహశీల్దారు టి రాజేశ్వరరావు అధ్యక్షత వహించగా, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధరరావు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వాడపల్లిని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అనుసంధానిత చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలోని వ్యాపారస్తులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించాలనే దిశగా అవగాహన కల్పించారు.పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన వాడపల్లిలో భక్తుల రాకపోకలు అధికంగా ఉండటంతో, పర్యావరణ పరిరక్షణకు స్వచ్ఛత అత్యవసరం అని వారు పేర్కొన్నారు. ఆలయం పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు దేవస్థానం సిబ్బంది, స్థానిక ప్రజలు, వ్యాపారులు కలిసి పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆలయ అధికారులు, పంచాయతీ ప్రతినిధులు, గ్రామస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల ఉద్యోగులు సమ్మె

విశాలాంధ్ర - కాట్రేనికోన : అఖిల భారత కార్మిక సార్వత్రిక సమ్మె సందర్భంగా రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ (సిఐటీయూ) పిలుపు మేరకు బుధవారం మండల సహకారం ఉద్యోగులు సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షుడు యర్రంశెట్టి రామచంద్రరావు ఆధ్వర్యంలో కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా డిసిసిబి కాట్రేనికోన బ్రాంచ్ వద్ద నిరసన చేపట్టారు. కార్మికులకు అన్యాయం చేసే కార్మిక చట్టాలను రద్దు చేయాలని నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఈఓలు డి రామకృష్ణంరాజు, కేవీఎస్ఆర్‌వి ప్రసాద్, కే సీతారామారావు, జి శ్రీనివాస్, జి నాగేంద్ర, మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎర్నగూడెంలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలో సంగాయిగూడెం ఎర్న గూడెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరపల్లి మండలం వ్యవసాయ అధికారి అయిన కె.కమలరాజ్ మాట్లాడుతూ సార్వ సీజన్‌కు సంబంధించిన క్రాప్ బుకింగ్ ప్రతి రైతు తప్పని సరిగా చేయించు కోవాలని తెలిపారు. పంట నమోదు యొక్క ప్రయోజనాలు రైతులకు వివరించారు. అలాగే కౌలు రైతులు తప్పనిసరిగా సీసీఆర్‌సీ కార్డులు చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా యూరియా సరఫరాకి ఎటువంటి కొరత లేదని ఆయన వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొంత భరత్ బాబు గద్దె శ్రీనివాసరావుకరుటూరి శ్రీనివాసరావు బొల్లిన విజయభాస్కర్ వ్యవసాయ సంజన సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారులతో రివ్యూ మీటింగ్

విశాలాంధ్ర-రావులపాలెం :రావులపాలెం మండలం గోపాలపురం గ్రామం అభివృద్ధిలో భాగంగా వివిధ ప్రభుత్వ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అనపర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలికులు ఆకుల రామకృష్ణ, ఈ కార్యక్రమంలో గోపాలపురం గ్రామ టిడిపి అధ్యక్షులు అధికారి నాగేశ్వర రావు నాగు), జిల్లా పరిషత్ మండల పరిషత్ హైస్కూల్స్ చైర్మన్, వైస్ చైర్మన్, కార్యవర్గ సభ్యులు, అధికారులు, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి తొలి అడుగు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలోని పల్లంట్ల గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకులు కొయ్యలమూడి చినబాబు మాజీ జెడ్పీటీసీ కొయ్యల మూడి సుధా రాణి అధ్యక్షతన ప్రతి ఇంటికి వెళ్లి ప్రజ లతో మమేకమై మా కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో చేపట్టిన అభి వృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆచంట శ్రీరాం ప్రసాద్ ఇన్‌ఛార్జ్ తాళ్లూరి శ్రీనువాస్ ఆలపాటి రాజేష్, చింతల దాస్, అక్కబత్తుల వెంకటరమణ, మందపాటి సత్యనారాయణ, మర్రి కిశోర్, నూతల పాటి గాంధీ, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండలం గోపాలపురం గ్రామ పరిధిలో ఎన్హెచ్ 216 రోడ్డుపై అవంతి సీ ఫుడ్ ఎదురుగా గల రోడ్డుపై జరిగిన ప్రమాదంలో కొత్తపేట మండలం గంటి చిన్న పేటకు చెందిన ఎడ్ల సుభాష్ తండ్రి ప్రేమ ఆనందం వయసు 24 సంవత్సరాలు కులం ఎస్సీ మాల అనే యువకుడు తన మోటార్ సైకిల్ ఏపీ 05 సిఆర్ 85 43 మోటర్ గ్లామర్ మోటార్ సైకిల్ పై గోపాలపురం వెళుతుండగా అదే సమయంలో వెనుకవైపును వస్తున్న లారీ ఏపీ జీరో సెవెన్ టి హెచ్ 1459 లారీ డ్రైవర్ తన లారీని అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా వేగంగా నడిపి. ముందు వెళుతున్న మోటార్ సైకిల్ గుద్దినట్లు ఈ ప్రమాదంలో సదరు యువకుడు అక్కడికక్కడే చనిపోయినట్లు మృతిని చిన్నాన్నైనా ఎడ్ల రాజు ఇచ్చిన రిపోర్టుపై రావులపాలెం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లుగా రావులపాలెం టౌన్ సీఐ ఎం శేఖర్ బాబు తెలిపారు.

పశు వైద్యులు శ్రీనివాస్‌కు నివాళులు

విశాలాంధ్ర-ఆలమూరు : మండలంలోని పినపళ్ల గ్రామీణ పశు వైద్యులు ఏపీ వెటర్నరీ నాన్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు ఈదల శ్రీనివాస్ చౌదరి మృతిపై పలువురు నాయకులు ఆయన పార్థివ దేహానికి బుధవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారిలో ప్రముఖులు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, అమరా వతి మెట్రో సిటీ ఎండి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి (రిటైర్డ్ ఐఏఎస్)తో పాటు పలువురు ప్రముఖులు, నాయకులు, అధికారులు ఉన్నారు.

నేడు మెగా పేరెంట్స్ డే నిర్వహణకు సన్నద్ధం

- కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ డే సమావేశాలను అందరి సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సూచించారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, విద్యాశాఖ అధికారులతో మెగా పేరెంట్స్ డే నిర్వహణపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈనెల 10వ తేదీన నిర్వహించే మెగా సమావేశాలను నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 1810 ప్రభుత్వ, ప్రైవేటు 558 పాఠశాలలు, 140 జూనియర్ కళాశాలలో మెగా పిటిఎంకు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనేలా ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహణపై మార్గదర్శకాలను కలెక్టర్ దిశా, నిర్దేశం చేశారు. అతిథుల ఆహ్వానం, నమోదు, మొక్కలు పంపిణీ, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు క్రమ పద్ధతిలో అమలు చేయాలన్నారు. మధ్యాహ్నం భోజనం అందరికిఅందేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎస్.ఆర్.వి.కె.ఎం. కిట్స్ అందరికి అందేటట్లు, యూనిఫామ్స్ అందరూ వేసుకునేటట్లు,తల్లికి వందనం రాని అర్హులైన వారు దరఖాస్తుచేసుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పాఠశాల, కళాశాల విద్యార్థులందరికి హెల్త్ చెక్అప్స్ పూర్తిచేసి ప్రతి విద్యార్థికి హెచ్ పిసి కార్డ్స్ పూర్తి వివరాలతో అందేటట్లు చూడాలన్నారు. విద్యార్థులంతా స్కూల్ యూనిఫామ్ తో హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థుల తల్లిపేరుతో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మెగా పిటిఎం నిర్వహించాలన్నారు. ముందస్తుగా వకృత్వ, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించాలన్నారు. సమావేశం రోజుల తల్లిదండ్రులకు లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్ వంటి పోటీలు నిర్వహించాలన్నారు. తల్లికి వందనం లబ్దిదారులు తమ అభిప్రాయాలు తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్ఐఓ యోహాన్, డిఇఓ ఎం. వెంకటలక్ష్మమ్మ, సమగ్ర శిక్షా ఎపిసి పంకజ్ కుమార్, జిల్లాలోని పలు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

పోలీసుల విధి నిర్వహణకు శారీరక దృఢత్వం అవసరం : ఎస్పీ కిషోర్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : పోలీసులు విధి నిర్వహణకు శారీరక దృఢత్వం ఎంతో అవసరమని ఏలూరు జిల్లా ఎస్పీ కే.ప్రతాప్ శివ కిషోర్ చెప్పారు. ఇందుకోసం పోలీసులు ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యానికి ఉచిత మెగా హెల్త్ చెకప్ ను బుధవారం ఏలూరు కామినేని ఆసుపత్రిలో ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిషోర్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది శారీరక, మానసిక శ్రేయస్సు దృష్ట్యా, వారి సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఈ ఉచిత ఆరోగ్య పరీక్షల కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, పోలవరం సబ్‌డివిజన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న పోలీసు సిబ్బందికి, అలాగే ఏఆర్, మినిస్టీరియల్ సిబ్బంది, హోంగార్డులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. నేటి ఆధునిక యుగంలో వాతావరణంలో మార్పుల వలన యువతలో కూడా గుండెపోటులు సంభవిస్తున్నాయని వాటిని నివారించాలంటే పౌష్టికాహారంతోపాటు నిత్యం వ్యాయామం, తరచూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ వైద్య పరీక్షలను 9వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహిస్తారని, రోజుకి 100 మంది సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ మొత్తం 1969 మంది సిబ్బందికి వైద్య పరీక్షల నిర్వహణ పూర్తి చేస్తారని ఎస్పీ వెల్లడించారు. ఈ అవకాశాన్ని పోలీసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కామినేని హాస్పిటల్ డాక్టర్ కొడాలి రామ్ ప్రసీన్, ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, ఆర్ఐ పవన్ కుమార్, ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, ఆర్ఎస్ఐ సత్యనారయణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మకు స్వాగతం

విశాలాంధ్ర -భీమవరం: నర్సాపురం నుండి తిరువణ్ణామలై (అరుణాచలం) స్పెషల్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ను వారానికి మూడు సార్లు నడిచే విధంగా కృషి చేస్తామని కేంద్ర ఉక్కు భారీ పరిశ్ర మల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. నర్సాపురం నుండి తిరువణ్ణామలై కు స్పెషల్ వీక్లీ ఎక్స్ప్రెస్ రైలును బుధవారం నర్సాపురం లో ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ వరకు రైల్లో ప్రయాణించారు.రైల్లో అరుణాచలం వెళ్లే ప్రయాణికులతో కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడారు. నరసాపురం, పాలకొల్లు, వీరవాసరం, భీమవరం టౌన్ రైల్వే స్టేషన్లో పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కు ఘనస్వాగతం పలికారు. రైలు భీమవరం చేరుకున్న సందర్భంగా పిఎసి చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు కేంద్ర మంత్రి కి స్వాగతం పలికి అరుణాచలానికి ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస వర్మ మీడియాతో మాట్లాడుతూ తిరువణ్ణామలై ప్రత్యేక రైలు ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అరుణాచలం, తిరుపతి వెళ్లే భక్తులకు ఉపయోగపడు తుందని, జీవితంలో ఒక్కసారైనా అరుణాచలం వెళ్లి గిరి ప్రదర్శన చేయాలని హిందూ భక్తులు కోరుకుంటారని అలాంటి వారికి ఈ రైలు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు అరుణాచలం వెళ్ళటానికి మన రాష్ట్రం నుండి డైరెక్ట్ గా రైలు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి రావడంతో తిరువణ్ణామలై కు నరసాపురం నుండి రైలు సౌకర్యం కల్పించాలని అనేకసార్లు రైల్వే ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేయగా వారు మొదట అంగీకరించలేదని ప్రయోగాత్మకంగా మూడు నెలలపాటు స్పెషల్ వీక్లీ ఎక్స్ప్రెస్ గా నడపాలని తాను విజ్ఞప్తి చేయడంతో వారు అంగీకరించారన్నారు. నర్సాపురం, కోనసీమ ప్రజల కోరిక నెరవేరుస్తూ నరసాపురం నుండి తిరువణ్ణామలై కు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మకు ఈ ప్రాంతవాసులు రుణపడి ఉంటారని, ప్రత్యేక రైలు రెగ్యులర్ గా నడిచే విధంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కృషి చేయాలని పీఏసీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అయినంపూడి శ్రీదేవి, డి ఆర్ యు సి నెంబర్ జక్కంపూడి కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ, బిజెపి నర్సాపురం పార్లమెంట్ కన్వీనర్ సుభాష్ రాజు, బిజెపి భీమవరం నియోజవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర, పెద్ద సంఖ్యలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బిజెపి, జనసేన టిడిపి నాయకులు, కార్యకర్తలు భీమవరం రైల్వే స్టేషన్ కు పెద్ద సంఖ్యలో చేరుకోవటంతో సందడి వాతావరణం నెలకొంది. ఛాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కేంద్ర మంత్రిని కలిసి ప్రత్యేక రైలు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : ఏజెన్సీలో గ్రామాల అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు, ఉ మ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్ అన్నారు. బుధవారం కామయ్యపాలెంలో సిసి రోడ్డు ,కల్వర్టు నిర్మాణాలకు వారు శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పింఛన్లు, దీపం పథకం, తల్లికి వందనం తోపాటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాలు అమలు చేస్తాం దన్నారు. సర్పంచ్ బొడిక భోగేశ్వర రావు, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము ,ఎంపీటీసీ నాలి శ్రీను, కూటమి నాయకులు గూడపాటి అరుణ్ కుమార్, పద్దం వెంకటకృష్ణ, గుడెల్లి లక్ష్మీనారాయణ, సిరుబత్తుల స్వామి, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయితీ పురోగతి సూచిక పై శిక్షణ

విశాలాంధ్ర - పాలకోడేరు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పి4 కి సంబంధించి సచివాలయ ఉద్యోగులకు బుధవారం పాలకోడేరు ఎంపీడీవో కార్యాలయము నందు ఎంపీడీవో వి. రెడ్డయ్య ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ యొక్క శిక్షణ శిబిరంలో పేదరికం లేని మెరుగైన జీవనోపాధి కలిగిన పంచాయితీ, ఆరోగ్యకరమైన పంచాయితీ, బాలిక స్నేహపూర్వకమైన పంచాయతీ, నీరు సమృద్ధి గల గ్రామపంచాయతీ, పచ్చదనం, పరిశుభ్రత కలిగిన గ్రామపంచాయతీ, స్వయం సమృద్ధి మౌళిక సదుపాయాలు కలిగిన గ్రామపంచాయతీ, సామాజిక న్యాయం సామాజిక భద్రత కలిగిన గ్రామపంచాయతీ, సుపరిపాలన కలిగిన గ్రామపంచాయతీ, మహిళ స్నేహపూర్వక గ్రామపంచాయతీ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ సచివాలయ కార్యదర్శులు, సచివాలయ ఏఎన్ఎం లు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వేంద్ర ఉన్నత పాఠశాలను సందర్శన

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం వేంద్ర జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లావిద్యాశాఖఅధికారి నారాయణ సందర్శించారు. ఆయన పాఠశాల ప్రార్థన సమయానికి హాజరై పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. పదోతరగతి విద్యార్థులతో కొంత సమయం ముచ్చటించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాలకు టైం ప్రకారం హాజరు కావాలని, తరగతి బాధ్యత అందరు ఉపాధ్యాయులదని, విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచాలని, జంక్ ఫుడ్స్ తీసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులనుండి సెలవు చీటీ తప్పనిసరిగా తీసుకోవాలని, ఉపాధ్యాయులందరూ అకాడమిక్ క్యాలెండర్ , హ్యాండ్ బుక్ ప్రకారం బోధనచేయాలని సూచించారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి శ్రీమన్నారాయణ ఉన్నారు.

సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయం

విశాలాంధ్ర - నరసాపురం: తల్లిదండ్రులు జ్ఞాపకార్థం సేవాకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నల్లి సాయిబాబా అన్నారు. నరసాపురం మండలం పసలదీవిలో సెవెన్ ఆలివ్స్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుంపుల శాంతమ్మ 26వ వర్ధంతి సందర్భంగా వృద్ధుల కు వస్త్రములు పంపిణీ,అన్నదానం చేశారు. అనంతరం ఎల్బిచర్ల సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు లో 500, 900మార్కులు పైగా సాధించిన విద్యార్థులకు రూ. వెయ్యి ఆర్థిక సాయం, ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. సెవెన్ ఆలివ్స్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ గుంపుల రీటా మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరాలు, నెల నెల పేదలకు మందులు, బియ్యం, పంపిణీ చేస్తున్నామన్నారు. పలు సంస్థలు కు, గ్రామాల్లోను ట్రస్ట్ తరుపున సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో పేద విద్యార్థుల ను దత్తత తీసుకుని వారిని చదివించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు ఏవీఎస్ మూర్తి,గ్రామస్తులు, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.